హో హో హూ హూ

[నవల]

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

యువ కార్యాలయం
తెనాలి

ప్రథమ ముద్రణ

లక్ష్మీ పవర్ ప్రెస్

హా హో హూ హూ

౧

ఒకరోజున ఉదయం లండనులో ట్రెఫాల్గర్ స్క్వేరు వద్ద జనం గుంపులు గుంపులుగా మూగి యున్నారు వారొక విచిత్ర జంతువువంక చూస్తున్నారు ఆజంతువు వారి నన్నివిధాలా ఆకర్షించింది ఆ జంతువు మెడవఱకు మనిషి తలమాత్రము గుజ్జుపుతల జూలు, నిక్కిన చెవులు సగము కనబడుతున్న తిరగటి రాళ్లల్లే పళ్లజంట, మొగాన మాత్రం బొట్టుఉన్నది అది నిలువుబొట్టు ఆ జంతువునకు తక్కిన అవయవాలన్నీ మనుష్యులవే రెండు చేతులూ, రెండుకాళ్లూ, కాళ్ళకి కడియాలున్నవి అవిబంగారపువో యిత్తడివో తెలియదుగాని రంగు మాత్రము పసుపు పచ్చన వాట్టిని కడియాలనటం కన్న అందె లనవచ్చు కాళ్ల వ్రేళ్ళకు రత్నాలతో చేసిన మట్టెలు ఉన్నవి చేతుల పదివేళ్ళకూ పది రత్నపుటుంగరా లున్నవి మణికట్టులయందు సింహ తలాటపు మురుగులున్నవి దండలయందు బాజుబందులు బుజములమీద భుజకీరులున్నవి శిరసున కిరీటముంది ఈ జంతువు చచ్చి

పోయినదో, మూర్ఛలో వున్నదో తెలియదు ఇది జంతువువో మనుష్యుడో తెలియదు ఒకవేళ యీ జంతువు నిద్రపోవుచున్నదేమో! ఒత్తిగిలి పండుకొన్నది ఆ జంతువు పట్టు బట్ట కట్టుకొనివుంది వెడల్పైన జరీగల ఉత్తరీయం చిరిగిపోయి క్రిందపడివుంది ఆ జంతువు రెండుచేతుల వెనకా పొడుగైన రెండు పెద్ద గాయా లున్నవి ఆ గాయాలనుండి ఇదివరకెంత నెత్తురు కారిందో తెలియదు కాని కొంత నెత్తురు భూమిమీద గడ్డకట్టివుంది ఆ నెత్తురుతో కొంచెము దూరంలో పడివున్న జరీఉత్తరీయం తడిసివుంది వేసవికాలమైనా లండనులో రాత్రిళ్ళు కొద్దిగా మంచు కురుస్తూనే వుం టుంది గనుక ఆ మంచుకి నెత్తురు ప్రవహించడం మానేసిందల్లే వుంది

ఆ జంతువు దేహప్రమాణం చాలాపెద్దది మను ష్యులు సామాన్యంగా ఐదాఱడుగులు ఉండొచ్చు ఆ జంతువు ఎనిమిది అడుగులు ఉండి ఉంటుంది దాని మొదురుజొమ్ము మన బారెడంత ఉంటుంది

మనుష్యులందరూ దాన్ని దూరాన్నుంచి చూడటం మొదలెట్టారు ప్రొద్దెక్కిన కొద్దీ జనం ఎక్కువ మూగారు జనం అనేక విధాలుగా చెప్పుకోటం మొద లెట్టారు ఒక గ్రీకు భాషాపండితుడు "గ్రీకుహీరో థీసియస్ మినిటార్ అను ఒక మొద్దుమొగము జంతు వును చంపాడు ఇదికూడా అట్లాంటిదే" అన్నాడు

ఆఫ్రికా, దక్షిణ అమెరికా అడవులలో బహువిధాలైన జంతువులను జూచి వాటిలో కొన్నింటిని లండను 'జూ' కు పట్టి తెచ్చిన ఒక గొప్ప వేటగాడు డిట్లన్నాడు "శరీరము మనిషిది, మొగము గుఱ్ఱముది యైన ఒక జంతువు ఆఫ్రికాలో అడవులలో నెక్కడనో ఉన్నదని నేను విన్నాను కాని నేను నమ్మలేదు" అని 'అయ్యో! ఈ జంతువు నాకు దొరికిఉంటే లండను జూకి దీన్ని తీసుకొచ్చే భాగ్యం నాకుగలిగేది ఇటువంటి జంతువును తెచ్చానని నాకు పీరెజు ఇచ్చేవాళ్లు ఇప్పుడో ఆ లాభము పోయిందిగదా' అని బిక్క మొగం వేశాడు

కదలకుండా, మెదలకుండా పడియున్న ఆ మృగం దగ్గరకు కొందరు పిల్లలు సాహసించి పోగాతే తల్లులు వాళ్ళను వెనక్కి లాగారు

"ఇది మృగమే అయితే దీనికీ బట్ట లెక్కడనుంచి వచ్చినై? దీనికి నగలెక్కడివి" అని కొందరు ప్రశ్న చేశారు కొందరు నిజమేనన్నారు మృగం కాకపోతే మరి యేమిటీ అని ప్రశ్న పుట్టింది మఱికొందరన్నారు గదా "ఇది తప్పకుండా మృగమేను దీనిని ఏ అమెరికా దేశస్తుడో ఏ ఫ్రెంచి దేశస్థుడో ఆఫ్రికా అడవుల్లోనో ఎక్కడో పట్టుకున్నాడు దానిని 'ఎరోప్లేను' మీద వాళ్ళ దేశానికి తీసుకుపోతుంటే యీ జంతువు క్రింద పడి వుంటుంది ఆ క్రిందపడటంలో చచ్చిపోయి ఉండ వచ్చు అప్పుడు తల పగిలిందేమో ఆ నెత్తురట్లా

కారుతోంది" అన్నారు మఱొకడు "అయితే మఱిదానికి ఈ బట్టలెక్కడివి? ఒక గుడ్డ సీలిక కట్టుకొని యింకొక గుడ్డపీలిక పైన వేసుకోవడ మేమిటి? ఇవి యేమి దుస్తులు? వేసుకొన్న చోలాగూ, కోటూ వేసుకొందురు గాని గుడ్డముక్క లెవరు కట్టుకొంటారు?" అన్నాడు మరొకతను "హిందూదేశములో యిల్లాగే కట్టకొంటారట" అన్నాడు మఱొకధ్వని యిల్లా వినిపించింది "హిందూ దేశంలో యీ మృగాన్ని యెవళ్ళో పెంచి వుంటారు'

ఆ గ్రీష్మకేసన మంతా మొగంలో ఉట్టిపడే ఒకడు "హిందూ దేశంలో మనుష్యులే మృగాలాయెను వాళ్లు మృగాలను పెంచట మెందు"కన్నాడు అందరూ నవ్వారు మరొకడన్నాడు "హిందూదేశంలో వాళ్ళు ఎప్పుడూ ఆఫ్రికా అడవుల్లోగాని దక్షిణ అమెరికా అడవుల్లోగాని వేటకుపోరు వాళ్లక్కడా పోవడానికి గవర్నమెంటు ఒప్పుకోదు అందుచేత యీ మృగాన్ని వాళ్లు పట్టుకొన్నదీ అబద్ధమే, వాళ్ల దేశంలో పెంచినదీ అబద్ధమే" అన్నాడు

"అయితే హిందూ దేశస్థులకు మల్లే యీ మృగం ఒంటిని బట్టలెందుకుండాలి" అన్న ప్రశ్న వచ్చింది దానికొక బుద్ధిమంతుడు సమాధానం చెప్పాడు "యీ మృగాన్ని పట్టుకొన్న వేటగాడు కొన్నాళ్లు హిందూ దేశంలో ఉండియుంటాడు అతడు ఫ్యాషన్‌కి యీ మృగానికి యీ దుస్తులు వేసి ఉంటా"డని సమాధానం

కుదిరింది అందరూ అతన్ని మిక్కిలి అభినందించడం మొదలు పెట్టారు ఒకవేళ ఆ మృగం నిద్రపోతోం దేమో, కేకలకు లేస్తే యేం అపాయం జరుగుతుందో అని కొందరు జనాన్ని కేకలు వేయవద్దని చెప్పడం మొదలు పెట్టారు

మరొకడు "అయితే యీమృగం ఒంటినిండా యిన్ని నగలెక్కడ నుంచి వస్తాయీ, ఆ నగలు చాలా ఖరీదు కలవే" అన్నాడు ఆ మాట యెవరూ వినిపించుకో లేదు జనముచేసే రొద యెక్కువై పోయింది

మృగం చచ్చిపోయిందని కొందరూ, బ్రతికేవుందని కొందరూ ప్రతివాళ్లకి మృగం లేస్తే యేం అపాయం జరుగుతుందో అని భయమే కాని యీ వింత వదిలి పెట్టి యెవరూ పోలేరు

రోడ్లమీద ట్రాఫిక్కు ఎక్కడికక్కడ ఆగిపోయింది జన మందరూ చుట్టుకొనడమే కాని మరొకటి జరుగలేదు ఇంతలో యీవార్త లండను లండనంతా తెలిసిపోయింది పెద్దపెద్ద డ్యూకులూ, లార్డుమేయరు, ఆర్చిబిషప్, అంద రూ వచ్చారు స్కాట్లండు యార్డు వారంతా ఒత్తిగిల్లారు పోలీసు వాళ్లను షూట్ చేసేందుకు తయారుగా తుపా కులతో జంతువు చుట్టును ఇరువదిగజాల దూరములో నిలుచుండబెట్టి మేయరు, మరికొందరు గొప్పవారూ, జంతువు దగ్గరకు నడిచారు వారి చేతులలో కను తెప్ప పాటులో ప్రేలి జంతువును దగ్ధం చేయగల

పిస్తోళ్ళు గురిపెట్టి ఉన్నవి జనాన్ని పోలీసువారు ఎక్కడివాళ్ళక్కడ పారదోలారు ఇదివరకే జనం ఆ జంతువు కింతకన్న దగ్గఱగా వెళ్లింది జనంలో కొందరు పిస్తోళ్లు లేకుండానే యింతకుపూర్వం ఆ జంతువుకు చాలా దగ్గరగా వెళ్ళి సర్వమూ పరిశీలించారు అయినా వారు అధికారులు కనుక, అధికారులు చేయాలసిన పద్ధతిగా చేస్తున్నారని అనుకోవాలి

పెద్ద లందరూ పిస్తోళ్ళతో తయారుగా నిల్చుంటే ఒక గుమాస్తా వచ్చి జంతువును పరిశీలించాడు జంతువు చచ్చిందో, బ్రతికి వుందో తెలుసుకోవడానికి గొప్ప డాక్టర్ల కోసం కబురంపించారు గొప్ప యినుప గొలుసులు తెప్పించి జంతువుకి కాళ్లూ, చేతులూ కట్టి వేశారు జంతువొకవేళ లేచినా, యేమీ చెయ్యలేదు తరువాత డాక్టర్లు వచ్చి పరీక్షించారు వాళ్లు రెండు పక్కలా రెండుగంటలు పరీక్ష చేసి యీ జంతువు చావలేదు - బ్రతికివున్నదని చెప్పడానికి వీలులేదు ఉచ్ఛ్వాస నిశ్వాసము లాడటంలేదు హృదయంలో స్పందనం లేదు అయినా హార్టు 'సౌండు' గా ఉంది నాడి ఆడటం లేదు కాని నెత్తురు చల్లబడలేదు ఈ జంతువుయొక్క శరీర తత్వానికి మన వైద్యశాస్త్రానికి సంబంధం లేదన్నట్లుంది ఈ జంతువు కళేబరం లోకంలో ఉండే జంతువుల కళేబరములవంటిది కాదు ఇది యీ లోకంలో జంతువుకాదు, అని తీర్మానించారు

ఈ తీర్మానం, ఆనోటా ఆనోటా పాకి జన సామా
న్యంలో హాస్యం పుట్టించింది జంతుశాస్త్రవేత్త అయి
ఆఫ్రికానుంచి అనేక వింతమృగాలను లండను జూకు
తెచ్చిన మిస్టరు డికిన్సను డాక్టర్లు నందరనీ పరిహాసిం
చాడు తానైతే ఒక్క నిమిషంలో ఆ జంతు తత్వం
తెలియజేసే వాణ్ణన్నాడు

జంతువును సర్వదా పరీక్షించారు జంతువు చేతుల
వెనుకనున్న రెండు పెద్ద పొడుగైన గాయాలు ఎందు
కైనవో తెలియలేదు "ఏదో విమానం మీదనుంచి
యీ జంతువు క్రిందపడి ఉండాలి" అన్న విషయం
మట్టుకు నిర్ధారణగా తేలింది "అది రాత్రిపూట
యెప్పుడో జరిగి ఉండాలి ఈ జంతువు విమానం
నుంచి క్రిందకు దూకబోతూ రెండు చేతులూ వెనక్కి
వేసి యేదో పదునైన వస్తువును పట్టుకొని ఉండాలి
అప్పుడీ రెండుచేతుల వెనుక కోసికొనిపోయి ఉం
టుంది" అని నిశ్చయం చేశారు "ఈ జంతువు అల్లా
పడివుంటే దీనికి దేహంమీద మరెక్కడా దెబ్బ
తగలదామెను అంత యెత్తునుంచి పడియుంటే యెల్లా
తగలకుండా ఉంటుంది?" అన్నారు

ఆ జంతువు ఒంటిమీదనుంచి నగలన్ని తీశారు
అవి యొక జాబితా వ్రాసి పోలీసువారి అధీనంలో
వుంచారు డాక్టర్లు ఆ జంతువు గాయములకు కట్టు
కట్టి మందు వేశారు ఎంతసేపటికీ ఆ జంతువు కదలా

లేదు మెదలా లేదు దానిపైనున్న బట్ట పరీక్షించారు
అంతటి సుకుమారమైన వస్త్రం ఏదేశంలో నేశారో
తెలియదు ఢకా మజిలిన్లని చెప్పుకుంటారు అవైనా
అంత సన్నంగా ఉంటవో లేదో! ఆ వస్త్రానికి
పైగా జరీ ఆ జరీ సొగసు చెప్పడానికి వీలులేదు
అంచు సందెకాలపు గులాబీరంగుతో వేశారు ఆ
వస్త్ర మాశ్చర్యముగా వుంది ఈ జంతువును వంద
మంది మనుష్యులు పట్టుకొని ఒక పెద్ద మోటారు
వాన్ మీాది కెక్కించారు దీనిని పోలీసుస్టేషనుకు
తీసికొ వెళ్ళాలనో, మృగప్రదర్శనశాలకు తీసుకు
వెళ్ళవలెనో తెలియలేదు జూ అధికారి జంతువు తన
దన్నాడు మేయరు జంతువు మేల్కొన్న తరువాత
దాని గుణాగుణాలను బట్టి కాని యేమీ నిర్ణయించ
టానికి వీలులేదన్నాడు స్కాట్లండు యార్డులో పది
గజముల పొడుగూ, పదిగజాల వెడల్పు, పది హేనడు
గుల యెత్తున బలిష్ఠమైన యినుపబోను కట్టారు
చుట్టూ వందమంది పోలీసువారిని గుండ్లుదట్టించిన పిస్తో
ళ్ళతో కాపలా పెట్టారు అప్పటికి ప్రొద్దుకూకింది
పదిమంది డాక్టర్లు ఆ జంతువు చుట్టూ కూర్చున్నారు
జంతు వొకవేళ లేచినచో ఆహారమేమిటని విచారణ
సాగింది ఉలవలూ, గడ్డీ, రొట్టెలూ, సారాసీసాలు
అన్నీ తయారుగా ఉంచారు జంతువు మేల్కొనవలె
నని యెదురు చూస్తున్నారు

౨

ఆ జంతువు, తరువాత పదిహేను రోజులకు కదలటం మొదలుపెట్టింది ఇన్నాళ్లూ ఆ మృగాన్ని చూసేందుకు ఇంగ్లండు నాలుగు వేపులనుండీ యూరపులోనుండీ జనము తీర్థ ప్రజగా వచ్చి చూచి పోతున్నారు క్రొత్తగా వచ్చే జనానికి లండను హోటళ్ళు చాలటం లేక జనం ఊరంతా కిటకిటలాడి పోయింది

ఇట్లా ఉండగా ఆ మృగం అటూ ఇటూ కదిలింది కదిలిందన్న వార్త కన్నుమూసి కన్ను తెరిచేటప్పటికి లండను లండలంతా తెలిసిపోయింది ఇనుప పంజరం చుట్టూ రివాల్వరులు ఎనిమిదిబారుల తుపాకీలు పుచ్చుకొని సైనికులు నుంచున్నారు ఆ మృగం వీపు మీది గాయాలు డాక్టర్లు కట్లు కట్టినా మాననేలేదు జంతువుకి మెలకువ వచ్చింది చేతులు చాచి కాళ్లు నిక్కించి నీల్గి అటూ ఇటూ ప్రక్కలకు దొరలి జంతువు కన్ను తెరిచింది వెంటనే చుట్టూ సైనికులు మరీ జాగ్రత్త పడ్డారు

ఆ జంతువు కళ్లు తెరచి తనచుట్టూ చూచింది ఆశ్చర్యపోయినట్లు అటూ యిటూ చూచింది లేచి కూర్చుంది ఎగిరి ఒక గంతు వేసి నిలుచుంది 'కిం గతోఽస్మి'* అని ఒక పెద్దఅరుపు అరిచింది ఈ అరుపు

---

* కిం గతోఽస్మి = ఏమయినాను ?

దగ్గరున్న వాళ్ళకి సువ్యక్తంగా వినిపించ లేదు గుఱ్ఱము సకిలించినట్లు ఉన్నది కాని ఫర్లాంగు దూరంలో ఉన్న వాళ్ళకి అక్షరాలు విస్పష్టంగా వినిపించినవి కాని అది భాషని యెవరికి తెలుసును? భాషే అయితే యేమి భాషో? అయినా యీ జంతువునకు భాష యేమి తెలుసు అది భాష కావచ్చునన్న యూహాయే యెవరికీ లేదు దూరానికి ఆ అరపులో అక్షరాలల్లే వినిపించినవాళ్ళకి కొంత ఆశ్చర్యం వేసింది అప్పటికి పగలు రెండుజాములైనది మృగము తన చుట్టూ ఇనుప పంజరం ఉండటం చూచి ఒక పెద్దసకిలింత సకిలించింది అది నవ్వుతున్నట్లున్నది కాని మళ్ళీ దాని కళ్ళల్లో ఒక విధమైన దుఃఖం గోచరించింది అంతటితో ఆ జంతువు నేలబడి బాధచేత కొట్టుకుంటున్నట్టుగా ఒక అరుపు అరిచింది ఆ అరుపు దూరానున్న వాళ్లకి † 'అహో మే అధణ్ణాత్త ఇం కి మద్ధి కిం సమాదిర్గో' అన్నట్లుగా వినిపించింది దగ్గరఉన్న పోలీసులు, సైనికులు గుఱ్ఱము చిత్రచిత్రంగా సకిలిస్తోందని అనుకొన్నారు అందులో కొందరు పెద్దలు దీని తత్వం యీ మాత్రంతో తెలియ లేదనుకున్నారు

మళ్ళీ కొంతసేపటికి జంతువు లేచి కూర్చున్న జనాన్ని చూస్తే యిప్పటికి జంతువుకు కొంత ఆశ్చర్యం తగ్గింది

† అహో సె అధన్యాతమ్ ! మేతత్ కిం సమాదిష్ట — ఓహో ! నా అధన్యత్వం ఏమిటిది ? ఏమిజరిగింది ?

ఇంతలో అక్కడఉన్న అధికారులు ఆహారం తెచ్చి జంతువుకి దగ్గరగా తోశారు జంతువు ఆహారాన్ని చూచింది రొట్టెలూ, ఉలవలూ, బంగాళాదుంపలూ ఇవన్నీ చూస్తే జంతువు కవేమిటో తెలియలేదు ఇంతలో ఫలములు కొన్ని తెచ్చి దానిముందర పెట్టారు జంతువు వాటివంక చూడటంతోటే అవి పళ్ళని తెలిసి కొన్నట్లు కొంత అభినయం చేసింది ఆ పళ్లు చేత్తో పుచ్చుకొంది అందరూ తింటుం దనుకొన్నారు. కాని అది పండు తుంచి అటూ ఇటూ చూచి మళ్లీ పక్కనే పెట్టింది

పది హేను రోజులమట్టి తిండి లేదే దీనికి, పండు తినద్దే మబ్బా అని కొందరు, అంత మృగానికి ఆకలి తీరా లంటే ఆ పండేమి చాలుతుందని కొందరూ, చిత్రంగా వుంది, గుఱ్ఱాలు పళ్లు తినట మేమిటని కొందరు కొంత సేపు జంతువాలోచించింది ఇనుపపంజరము బయట నున్న ఒకనికి చేతితో దగ్గరకు రమ్మని సంజ్ఞచేసింది జంతువు వాడు దగ్గరకురాగా సకిలించింది ఆ ధ్వని దూరపువాళ్ళకు ‡'కోణు తుమం' అనునట్లు విని పించింది

దీనితో ఆ జంతువేదో మాటాడు చున్నదని అంద రునూ గ్రహించ నారంభించిరి కాని యేమి మాటాడు చున్నది యను విషయ మట్లుంగా నిది మాట్లాడుట

‡ కోను త్వం = నువ్వెవ్వరు ?

యేమి? అను ఆశ్చర్యమే యెక్కువై పోయింది.
తాను చెప్పినది వానికి తెలియలేదని జంతువుకు తెలిసింది. అది యేమనుకొన్నదో, రెండు చేతులతో నెత్తిమీద నీళ్లు పోసుకొన్నట్లు సైగ చేయడం మొదలు పెట్టింది. ఎవరికీ యేమీ తెలియలేదు. కొంత సేపటికి చూడవచ్చిన వాళ్లలో ఒక హిందూదేశస్థు డున్నాడు. అతడన్నాడుగదా 'స్నానం చెయ్యాలనేమో' అని ఈ మాట క్రమంగా మేయరు చెవులబడ్డది. ఆ సంగతి నిజమేనన్నట్లు తెలిసింది. ఆ జంతువుచేత స్నానము చేయించడమెట్లా? ఎన్ని నీళ్లు తెస్తే సరిపోతవి. జంతువును కాళ్లకు చేతులకు సంకెలలు కట్టి థేమ్సునది దగ్గరకు తీసుకుపోదా మన్నారు కొందరు. "అది చాలా అపాయకరము. దారిలో జంతువు మనుష్యుల మీదపడి చంపవచ్చును" అని మఱి కొందరన్నారు. ఇట్లు కాదని ఇండ్లార్పుటకుపయోగించే గొట్టాలు తెచ్చి పైపులలోనుండి జంతువుమీద నీళ్లు వదిలిపెట్టారు. జంతువు పైనుంచి క్రిందకు తడిసి పోయింది. బోనులో క్రింద అంతా బురదఅయింది. అప్పుడు జంతువు తన పైనున్న వుత్తరీయము పిండి తుడుచుకొంది. ఆ వుత్తరీయం కట్టుకొని, కట్టు దోవతి పిండి యినుప కటకటాల కారగట్టింది. ఇదంతా చూస్తున్న జనం ఒడ్డువిరిగి పోతున్నారు. వాళ్ళ ఆశ్చర్యానికి అంతూపంతూ లేదు. క్రింద అంతా బురదకావడం మూలంగా కూర్చోటానికి

వీలు లేదన్నట్టు జంతువు సైగచేసింది దాన్ని గ్రహించి ఒక పెద్దబల్ల తీసుకువచ్చి ఆ లోపలికి అందిచ్చారు జంతువు ఆ బల్ల వేసుకొని దానిమీద భాషిపెట్టుగా కూర్చుండి ముక్కు మూసుకొని ధ్యానంచేయడం మొదలుపెట్టింది చుట్టుపట్ల ఉన్నవాళ్ళకి దీని తత్వమేమీ తెలియలేదు గంటసేపటికి మళ్ళీ కళ్లు తెరిచింది లేచి నిలుచుంది ఆరినబట్ట కట్టుకొంది తాను కట్టుకొన్న ఉత్తరీయం తడిపొడిగా ఉంటే అది ఆరేసింది పండ్లు చూపించి యిట్లాంటివి తీసుకురమ్మని సైగ చేసింది వెంటనే మేయరు మనుష్యుల్ని పంపించి ఒక తట్టెడుపళ్ళు తెప్పించాడు చెంబుకావాలని సైగ చేసింది ఆ దేశంలో చెంబులెక్కడివి! ఒకగ్లాసు తెచ్చియిచ్చారు ఆ గ్లాసు తీసుకొని మృగం పళ్లమీద నీళ్ళుచల్లి యేదో గొణుక్కుంటూ చేతులు పళ్ళమీద త్రిప్పి ఆ తట్టెడు పళ్లూ తింది నీళ్లు కావలెనని చేయి చూపించింది మళ్ళీ గొట్టంలోంచి వదలిపెట్టారు ఆ నీళ్ళు కడుపారా త్రాగింది

తరువాత ఆ బల్లమీద కూర్చుని వాళ్లవంక పరకాయించి నాలుగు వేపులా చూచింది కొంతసేపటికి మళ్లీ నవ్వింది ఇప్పటికి జనానికి ఆ మృగం యిల్లా నవ్వుతుందని తెలిసింది

మృగం కటకటాల వంక చూపించి యివి యెందుకన్నట్లు ప్రశ్నించింది అందరూ ఆశ్చర్యపోయినారు

కొందరన్నారు గదా "యిది మృగంకాదు మనుష్యు డేను, తలకాయ మాత్రం గుఱ్ఱపు తలకాయ గాని మనము ఖండాలన్నీ కనిపెట్టాము గాని యిల్లాంటి మనుష్యులు యే ఖండంలో ఉంట రో ఆ ఖండాన్ని కనిపెట్ట లేదు కనుక అతను మాట్లాడే భాష ఏమిటో కనుక్కుందాం, వాళ్ళది యే దేశమో కనుక్కుందాం, ఆ మనుష్యుడు జంతువు కాదు, చాలా నాగరకత గలి గిన జాతిలో కూడా ఉన్నది అటువంటి వాడి చుట్టా ఇనుప పంజర మెందుకు ? తీసివేస్తే బాగుంటుం" న్నారు అధికారులు మాత్రం "ఇనుప పంజరం తీసి వేయడానికి వీల్లేదు ఇది జంతువు కాదని నమ్మక మెట్లాగు ? జనంమీాద పడి విరుచుకుతింటే యెల్లాగు అన్నారు ఇనుపపంజరం తీసి వేయలేదు చుట్టూఉన్న అధికారులు ఇంగ్లీషులో ఆ జంతువుతో చాలా విష యాలు చెప్పారు ఆ భాష ఆ జంతువుకి తెలియలేదని తెలుసుకొని ఫ్రెంచి, జర్మనీ, ఇటాలియను, రష్యను భాషలన్నీ ఒకదాని తరువాత ఒకటిగా మాట్లాడి విని పించారు ఆ జంతువు కేమీా తెలియలేదు ఒక నీగ్రోను పిలిపించి వాడి భాష మాట్లాడించారు ఈ మాటలన్నీ విని ఆ జంతువు పరిహాసించినట్లు నవ్వడం మొదలుపెట్టింది అందరూ యేమీా తెలియక ఊర కున్నారు ఒకరిద్దరు మాత్రం యీా జంతువు మన భాషలు విని పరిహాసిస్తూన్నదని మనస్సుల్లో అను

కొన్నారు కొంతసేపటికి ' 'కిం మప సుదం కిం ఏదం
అన్నమాటలు దూరానికి వినబడేట్టు మళ్ళీ సకిలించింది
ఇప్పటికందరికీ ఆ జంతువు మాట్లాడుతున్నదని అను
సింది తమ భాష లేమీ దానికి తెలియని పోవటం
మూలంగా యేమి చెయ్యవలెనో తెలియ లేదు

కాని ఆ మృగంలో ఒక విశేషము కనిపించింది
తోకకాదు, బెణకదు తన చుట్టుపట్లనున్న జనాన్ని
నిరాదరణగా చూస్తుంది

ఇంత సేపూ సైనికులు చుట్టూ తుపాకులు తయారుగా
పెట్టుకొని కూర్చున్నారు ఆ జంతువు కిన్ను యిప్పు
ఒక తుపాకీమీద పడ్డది ఎందుచేత ననగా ఆ జంతువు
యినుప పంజరాన్ని అంటుకొని నిలుచున్నది ఆ వెనుక
నున్న సైనిగుడు భయపడి నాలుగడుగులు వెనుకకు
వేసి తుపాకియెత్తి పట్టుకొన్నాడు అప్పుడే ఆ జంతువు
వెనుకకు తిరగడం తటస్థించింది అదిచూచి, వాడి
భయంచూచి అది యేదో మారణసాధనం అని తెలిసి
కొంది దానివంక సాభిప్రాయంగా చూచింది దానిని
తన చేతికిమ్మని అడిగింది వాడివ్వ లేదు

అందరునూ ఆశ్చర్యపోయి చూశారు

ఇప్పటికి ప్రొద్దుక్రుంకింది జన మెవరిదారిని వారు
వెళ్లిపోతున్నారు ఒక పోలీసు ఇన్స్పెక్టరు కొడుకు
ఎనిమిదేండ్లవాడు తన వింతకోసము చేతిలోవున్న

* కిం మయా శ్రుతం, కి మిదం — నేను విన్నదేమిటి, ఇదేమిటి?

బ్యాట్ పెట్టి ఆ మృగాన్ని వెనకనుంచి పొడిచాడు మృగం వెనక్కి తిరిగి చూచింది వాడు దూరంగా పరుగెత్తాడు వాణ్ణి పట్టుకోటానికి మృగం తనచేయి యినుప కటకటాల్లోంచి చాచిరది వ డందలేదు గాని, ఒక సైనికుడు చేతి ందినాడు వాని చేతిలోని తుపాకి మృగము లాక్కుంది అది యినుప పంజరములోకి తీసుకొంది వెంటనే జనము ఎక్కడి వాళ్ళక్కడకు పారిపోయినారు పోలీసులు సైనికులు గూడ పారిపోవుచుండగా మేయరు వాళ్ళని ఆజ్ఞతో నిలబెట్టాడు మృగము తుపాకిని తీసుకొని దానిని పరిశీలించడం మొదలు పెట్టింది

3

ఆ జంతువు చేతిలో జిక్కిన తుపాకి మళ్లీ తీసుకోవడం యెట్లాగా అని అధికారులందరూ విచారించారు వీళ్ళు విచారించేటప్పుడు ఆ జంతువు తుపాకిని అటుతిప్పి యిటుతిప్పి పరిశీలించడం మొదలుపెట్టింది ఏ సమయంలో దానిచేయి ట్రిగ్గరు (గుఱ్ఱం) మీద పడుతుందో యెప్పుడు తుపాకి ప్రేలుతుందో, యెవరికి దెబ్బతగులుతుందో అని అందరూ భయపడడం మొదలు పెట్టారు మేయరు ఆజ్ఞాబలం కాకపోతే సామాన్య సైనికులందరూ యిదివరకే పారిపోయే వాళ్ళు అందులో ఒక పెద్ద

ఇన్స్పెక్టరు ఒక ఉపాయం ఆలోచించాడు ఒక ఊర కుక్కను తెప్పించి దాని నా జంతువు చూస్తుండగా తుపాకితో పేల్చాడు అది చచ్చిపోయింది ఇంక తుపాకులన్నీ జంతువు వేపు బారు పెట్టించి, తుపాకి బయట పడేస్తావా, కాల్చమన్నావా అన్నట్లుగా సంజ్ఞ చేశాడు లోపలనున్న జంతువు తుపాకివంక సాభిప్రాయంగా చూచింది కుక్కను తుపాకితో జంపినవాడు కొత్త తోటా మళ్ళీ అందులో పెట్టడం చూచింది, మరియే మాలోచించుకొందో! తుపాకి బయటి కిచ్చేసింది తుపాకి అందిపుచ్చుకునే వాణ్ణి తుపాకి మడమతో తోసింది కాబోలు, వాడు వెల్లకిల బడ్డాడు రాత్రిపూట తెల్లవార్లూ ఆ మృగం కళ్ళుమూసుకు ధ్యానం చెయ్యడం మొదలుపెట్టింది రోజూ రాత్రిళ్ళు ఆ మృగం కప్పుకొనేందుకు రెండు గొంగళ్ళు వీళ్ళే బోనులో పడేశరు ఇన్నాళ్ళు ఆ గొంగళ్లు ఎక్కడ వేసిన వక్కడే వుండేవి ఇవ్వాళ ఆ మృగం గొంగళ్లు తీసి కప్పుకొంది

ఇక్కడ యిల్లా వుండగా Zoo (జంతుప్రదర్శనశాల) అధికారి యీ మృగాన్ని తన Zoo కు పంపించాలని మేయరుకు అర్జీ పెట్టాడు అధికారు లందరితో పోయి చెప్పాడు కాని మేయరుకు యీ మృగాన్ని వదిలిపెట్టడం యిష్టం లేదు దీనిమూలంగా వాళ్లిద్దరికీ మనస్సుల్లో వైమనస్యాలు ఏర్పడ్డవి జూ అధికారి ఒక విషయం ఆలోచించాడు అందరూ నిద్రపోతూవుండగా

మృగాన్ని మోటారు లారీ మీద వేసుకొని జూకి తీసుకు పోదామని ఆరాత్రియే అతను తగిన ప్రయత్నా లన్నీ ఏర్పాటు చేశాడు. అక్కడ కాపలావున్న పోలీసువా రికు కొందరి కేవేవో ఆశలు పెట్టి తను మృగాన్ని తీసు కు వెళుతూంటే వాళ్లు యేమీ మాట్లాడకుండా ఉండే ఏట్లు చేశాడు. కాని అతని మనస్సులో భయంగానే వుంది. అట్లాంటి పని లండనులో జరగడం అసంభవం. ఏయసు సర్వాధికారి దీనివల్ల జూ అధికారికి ఉద్యోగం ఊడా పోవచ్చు. అయినప్పటికి మృగా లంటే ఆ దేశీ యులకున్న వింతకోర్కె యిట్లాంటి కార్యం తలపెట్టారు.

ఆ రోజున రాత్రి రెండుజాముల వేళ యిరవైమంది మనుష్యులు, ఒక లారీ వచ్చి యినుప పంజరం దగ్గర నిల్చారు. అప్పుడు కొద్దిగా ధ్వని జరిగింది. సరిగా ఆ సమయంలోనే ఆ వింత మృగం నిద్దురపోతున్నదల్లా లేచి ఆవలించి పెద్దగా సకిలించింది. ఆ మ్రోతకు చుట్టు పట్ల నిద్రపోతూన్న సైనికు లందరూ లేచారు. ఇన్స్పె క్టర్లు లేచారు. జూ అధికారి యింక మృగాన్ని తీసుకు వెళటం పడదని యేదో పనిమీద వచ్చినట్లుగా నటించి లారీ తోలు కెళ్ళాడు.

మర్నాడు తెల్లవారింది. ఆ మృగం మళ్లీ స్నానం చెయ్యా లన్నట్లు అభినయించింది. పైపులోంచి నీళ్ళు వదిలిపెట్టడానికి మళ్లీ ప్రయత్నంచేశారు. మృగం అల్లా వద్దని చేతితో సంజ్ఞ చేసింది. మరి యెల్లా స్నానం

చేస్తుంది? ఇంతలో ఆ మృగం యేదో అడుగుతున్న
ట్లుగా అరిచింది అది దూరానున్న వాళ్ళకి యిల్లా విని
పించింది * "పుచ్ఛస్సమ్ అద్ధివా పత్థణదీ?" ఈ
మాటకి అక్కడ నున్నవారి కెవ్వరికీ అర్థం తెలియ లేదు
సరిగా ఆ సమయంలో మేయరు దాని అఱుపు మాట
ల్లేవినిపించేటంత దూరంలో వున్నాడు ఆయన కది
ఒక భాషల్లే వినిపించింది ఆశ్చర్యపోయినాడు ఆ వెన
కటి దినమల్లా ఆయన మృగానికి దగ్గరగానే ఉండటం
మూలంగా ఆ మృగం అఱుపులు అఱుపుల్లేనే విన
బడ్డవి ఇది యేమి భాష అయి వుంటుంది? ఇది జంతువు
కాదు ఏ దేశము మనిషియో కావలె ఏ దేశంలోనన్నా
యిట్లాంటి మనుష్యులు లేరని జాగ్రఫీ హిస్టరీలు చెబు
తున్నవి మేయరు అక్కడే నిల్చున్నాడు మళ్ళీ మృగం
మాట్లాడితే విందా మని మళ్ళీ మృగం అరిచింది
"పుచ్ఛస్సమ్ అద్ధివా పత్థణదీ" అను అక్షరాలు
మేయరుకి విస్పష్టంగా వినిపించినవి అప్పటి కప్పుడే
కొంచెం ప్రొద్దెక్కడం మూలంగా జనం గుంపులైచూడ
వస్తున్నారు అందులో ఒకాయన లండను యూనివ
ర్సిటీలో సంస్కృత పండితుడు ఆయన యింగ్లీషు వాడే

ఆయన కీ పదిహేను రోజులనుంచీ యిట్లాంటి మృగం
దొరికిందని చెబుతూనే వున్నారు కాని ఆయన విశ్వ

---

* పృచ్ఛిష్యామి, అస్తి వా అత్ర నదీ? = అడుగుతున్నాను
ఇక్కడ నది గాని ఉన్నదా?

సించలేదు ఇట్లాంటి విషయాలు సామాన్యజనం నమ్మి
నంతగా పండితులు నమ్మరుగదా! ఆ మృగం నిన్న మే
ల్కొన్నదనీ అది మాట్లాడుతున్నదనీ కూడా చెప్పారు
చెబితే యీ వింత చూద్దామని ఇన్నాళ్ళ కాయన
బయలుదేరి వచ్చాడు వచ్చి మేయరు నిలుచున్నచోట
నిలుచున్నాడు ఈ మాటలాయన చెవినికూడా పడ్డవి
ఆయన ఆ ధ్వని విని మేయరుతో మాట్లాడాడు ఇది
సంస్కృతం కాదుగాని, సంస్కృత మల్లే వుంది సంస్కృ
తంలోంచి పుట్టిన భాషలు చాలా వున్నవి వాటిని
ప్రాకృతం పైశాచి మొదలైన పేర్లతో పిలుస్తారు ఈ
భాష వాటిల్లో యేదో అయి ఉంటుంది నా దగ్గర
ప్రాకృత భాషల డిక్షనరీ వుంది అది తీసుకు వస్తాను
అయినా జంతువుకి ప్రాకృతం వస్తే సంస్కృతం కూడా
కొంత తెలిసే వుంటుంది అని తాను యినుప పంజరం
దగ్గరకి వెళ్ళాడు వెళ్ళి ఆ మృగాన్ని చూచి చేయి
త్రిప్పుతూ ప్రశ్నించాడు * 'కిమాత్థ' అని ఆజంతువు
యీ మాటలు వింటూనే చెవులు రిక్కించి కనులు
పెద్దవిచేసి చేతులు చాచి పెద్దగా సకిలించింది ఆ పండి
తుడికి ఆ మాట లేమీ తెలియ లేదు అతడు మరల
మరల అడిగాడు అడిగితే మృగం యేదో చెబుతుంది
అతని కా సంగతి తెలియలేదు కొంత సేపటికి దగ్గర
వుంటే వినపడదు, తెలియదు, దూరంగా వుంటె తెలు

* కిమాత్థ! = ఏమిటి అంటావు ?

స్తుందని వాళ్ళందరూ గ్రహించారు ఆ జంతువు గొంతుక పెద్దది గనుక దగ్గిరవున్న వాళ్ళకి పెద్ద మోతల్లే మాత్రమే వినబడుతోంది దూరంగా పోయినకొద్దీ ఆ ధ్వని పలచబడి దూరానిక ఆ ధ్వనిలో శబ్దాలు విస్పష్టంగా వినబడుతున్నవి ఆ పండితుడు దూరంగా పోయి మళ్ళీ విన్నాడు అక్షరాలు బాగా వినపడ్డవి † "అత్ర సమీపే అస్తివా కాచిన్నదీ స్నాతు మిచ్ఛామి" అను మాటలు విస్పష్టముగా వినిపించినవి

కాని యిందులో ఒక యిబ్బంది వచ్చింది ఆ మృగం అనే మాటలు వినవలె నంటే వంద గజాల దూరం పోవాలె దానితో మాట్లాడాలంటే దగ్గరకు రావాలి ఈ దూరం పోవడం, దగ్గరకు రావడం యిదీ అశక్యంగా కనిపించింది

పండితుడు మేయరుతో చెప్పాడు "అయన స్నానము చేయవలెనట ప్రక్కనేదైనా నది ఉందా అని అడుగుతున్నాడు" ఈ మాటలు వినేటప్పటికి మేయరు గుండె గుభేలుమన్నది ఈ మృగాన్ని తీసుకు వెళ్ళడ మెట్లా? స్నానం చేయించడ మెట్లా? స్నానం చేయిస్తే యిది నదిలోంచి మళ్ళీ వస్తుందో రాదో! అని ఆలోచన మొదలుపెట్టింది అధికారులందరూ కూర్చుండి ఆలోచన చేశారు ఈ జంతువును నదికి

---

† ఈ దగ్గరలో ఏ దయినా నదిగాని వున్నదా? స్నానం చెయ్య గోరుతున్నాను

తీసుకుపోయి స్నానం చేయించవచ్చునా కూడదా అని
అసలు స్నానం చేయించడ మెట్లా అన్న ప్రశ్న పుట్టింది
అది యెట్లాగో తరువాత విచారిద్దాము మొట్టమొదట
నదికి తీసుకు వెళ్ళవచ్చునా అన్నారు ఒకాయన
స్నానం చేయిస్తే తప్పేమున్నది? అదియేదో ఉష్ణదేశా
ల్లో మృగమల్లే ఉన్నది అన్నాడు మరొకాయన
మృగమేమిటి? సంస్కృతభాష మాట్లాడుతోంటేను
సంస్కృతభాష గొప్పభాష అనీ, ఆ భాషలో చాలా
గొప్ప పుస్తకాలున్నవనీ చెబుతారు ఆ భాష మా
ట్లాడుతున్నది మృగమెల్లా అవుతుందన్నాడు మరొ
కాయన "అది మృగమో, మనుష్యుడో తెలియడానికి
వీలులేకుండా ఉంది తల చూస్తే మృగం మాట
చూస్తే మనుష్యుడు సంస్కృతభాష మాట్లాడుతోంటే
గొప్ప నాగరకత కల జాతి ప్రాణి అనుకోవలసి వస్తుంది
నిజానికి అతని ఒంటిమీద నగలూ, బట్టలూ చూస్తే
నాగరకత ఉన్నట్లే తోస్తుంది ఆ మృగాన్ని
స్నానం చెయ్యనివ్వవచ్చు" అన్నాడు, ఇంకొక ఇన
స్పెక్టరన్నాడు "అది సంస్కృతమో, కాదో, యీ
పండితుడట్లా అనుకొన్నాడేమో! అయినా మాట్లాడే
భాషని బట్టి మాట్లాడేవాళ్ళ నాగరకత నిర్ణయ మెట్లా
అవుతుంది? నాగరకమైన భాష మాట్లాడుతూ హృద
యంలో మనుష్యులు రాక్షసులు కావచ్చు ఈ
మృగాన్ని మనం నదికి తీసుకువెడితే దారిలో యిది

మరు స్వల్ప చ ప్రపంచమేమో! [illegible]
ఖుం [illegible] ఉబ్బంది హిం [illegible]
ఎటి గుత్తా [illegible] ఇది [illegible]
మమా [illegible]
మునిగ [illegible] వుపికుండా [illegible]
వాత మనం [illegible] లో పెన్స మ [illegible] కారు [illegible]
వచ్చు కనుం [illegible] దికి తీసుకు వెళ్ళ [illegible] డట మంచు

అతని వాద [illegible] అందరిం [illegible] చ్చింది ని [illegible]
నన్నారు ఒక [illegible] దిపో [illegible] హిం [illegible]
కలిస్తే మనుష్యుల [illegible] కి ఎం [illegible] మాన [illegible]
ఆఫ్రికా ఆస్ట్రేలియా దక్షిణ [illegible] రికా [illegible] ఉన్న [illegible]
రహస్యాలన్నీ కనుక్కొని జ్ఞానం [illegible] ఈ
మృగాన్ని గురించి పరిశోధన చెయ్యకముందే [illegible]
చేతుల్లోంచి జారవిడుచుకోరాదు [illegible] నిర్ణయించేశారు
ఈ నిర్ణయం ఆ మృగంకి చెబితే మృగం కోపిస్తుం
దేమో అనుకున్నారు అందుచేత మళ్లీ ఒక ఆలోచన
చేశారు మృగానికి విషయమే చెప్పవద్దు ఈ చుట్టు
పట్ల నది లేదని చెబితే సరిపోతుందన్నారు ఆ పండి
తుడిచేత ఆ మృగంతో ఆ విషయమే చెప్పించారు ఈ
మాట చెప్పటంతోటే ఆ మృగం ముఖం దుఃఖంగా
పెట్టింది కొంత ఆలోచించినట్లు [illegible] అప్పటికే
పొద్దెక్కడంతో మూలంగా పైపుగొట్టాల [illegible] నే మృగాన్ని స్నా
నం చేయించారు అది మళ్లీ కళ్లుమూసుకుని కొంతసేపు

ధ్యానంచేసింది తట్టలో పళ్ళు తెచ్చారు ఆరగించింది

౪

ఆ మృగం మాట్లాడుతుందని, ఆ భాష సంస్కృతమని, స్నానం చేస్తేనే భోజనం చెయ్యదని, భోజనం చెయ్యకముందు ఏదో ధ్యానం చేస్తుందనీ యీవార్త దేశ దేశాలకూ వ్యాపించింది యూరపులో గగ్గోలు పుట్టింది జర్మనీనుంచి సంస్కృత పండితులు ఒక రైలు [illegible] అంత మంది బయలుదేరి లండనుకు వచ్చారు జనం మృగాన్ని చూసేందుకు వీలు లేకపోవడం మూలంగా వేరే పెద్దయిలు కట్టించారు ఆ యింట్లోకి సమృద్ధిగా గాలి వచ్చేటట్టు చేశారు ఆ యిల్లు పెద్ద యెత్తైన స్థలంమీద కట్టించారు ఇంటికి గోడలు లేవు చుట్టూ బలిష్టమైన యినుప కటకటాలు పెట్టించారు ఆ యింటిచుట్టూ పెద్ద ఖాళీస్థలం వుంది ఆ ఖాళీస్థలం చుట్టూ యెత్తైనగోడ ఈ మృగాన్ని యీయినుప పంజరంలోంచి చక్రాలు పెట్టిన మజ్బూత పెద్ద యినుప పంజరంలోకి పట్టించి అందులో నుంచి ఆ యింటోకి ప్రవేశ పెట్టించారు ఆ యింట్లో ఆ మృగానికి అన్ని వీల్లూ యేర్పరచారు ఒక పెద్ద గదిలో ఒక పెద్ద మంచం వేసి దాని మీద రెండు మూడు పరుపులు వేశారు దిళ్లు పెట్టారు దాని ప్రక్కనే స్నానాల గది లావుగా ధారవచ్చే పెద్ద పైపు బెట్టి అక్కడే తువాళ్లూ

సుబ్బబిళ్ళలా అమిర్చారు ముందర సావడిలో నాలు గైదు కుర్చీలు, రెండు పడకకుర్చీలూ, రెండు సామా న్యపువి—అన్నీ ఆ జంతువు ప్రమాణానికి తగినట్టు చేయిం చారు ఈ ప్రయత్నమంతా జరిగేటప్పటికి రెండు నెలలు పట్టింది ఇంకొక సామానుగది ఆ గదిలో జంతువునకాహారం ఉంచారు అక్కడ గంపల్లో అనేక రకాల పండ్లు నిలువ బోశారు జంతువు కెప్పుడు ఆకలి అయితే అప్పుడు వెళ్ళడమూ, తినడమూ ఈ రెండు నెలలలో అతనికి మంచినీళ్ళు త్రాగుటకు చెంబొకటి కావలెనని వారికి తెలిసినది అందు చేత మూడునాల్గు చెంబులు కూడా అతని యింటిలో వుంచారు అతడు ధరించుటకు అతని ప్రమాణము ననుసరించి రెండు సూట్లు కుట్టించారు

ఈ రెండు నెలలు గడిచేటప్పటికి అతని బోనులోకి మనుష్యులు రావడం పోవడం సాగించారు రెండు నెలలయ్యేటప్పటికి ఒకవందమంది నిద్రాఅయిన సంస్కృత పండితులు జర్మనీ దేశస్థులు, ఫ్రెంచివారు, ఇంగ్లీషు వారు ఆమృగాన్ని వదలిపెట్ట పోవడంలేదు ఎప్పుడూ అతని చుట్టూచేరి వుంటారు ఆయనతో ప్రసంగిస్తూ వుంటారు ఆ మాటలన్నీ తమ భాషల్లోకి తర్జుమాలు చేసి తమ పత్రికలకు పంపిస్తూ వుంటారు అతనితో మాట్లాడేటం కష్టంగా వుండటంచేత ఆయన ముఖానికి ఒక యంత్రం చేర్చి పెట్టారు మాట్లాడేటప్పుడు ఆ

[illegible] గ్రాన్ని నోటికి తగిలించుకొంటే అలని
[illegible] ది [illegible] ఆ యంత్రం [illegible]
[illegible] ఎదుటకు పూర్వం అర [illegible] కుండా
మాటలవ[illegible] వినిపిస్తుంది ఆ జంతువుతో యీ యంత్రం
[illegible] పండితులు యిదని చెప్పారు ఆ
[illegible] దీని తొడుక్కొన్నది కొద్ది రోజుల్లో
[illegible] మాట్లాడే మాటలు ఆ జంతువుకి
వినిపించడం లేదని తెలిసింది అంగ చేత ధ్వనిని
[illegible] శాల దగ్గర మనుష్యులు మాట్లాడు
[illegible] ఆ జంతువుకి యీ యూరపి
[illegible] సంస్కృతం [illegible] పెంది కాదు కాదు
[illegible] టు వడి వాళ్ళ మాట లిప్పుడు గ్రహి
స్తోంది తెల్లవాళ్ళు 'అస్తికిల' అనవలసి వస్తే 'అ' అను
[illegible] 'ఎ' ఎలా ఉచ్చరించి 'స' ను షా చేసి 'లా'
ను 'ళా'గా ఉచ్చరిస్తారు దీర్ఘమున్న చోట హ్రస్వమూ
హ్రస్వమున్న చోట దీర్ఘమూ ఉచ్చరిస్తారు 'నారా
యణాః' అనుటకు 'నరయనాః' అంటారు మొదటి
రోజుల్లో జంతువుకి యీ ఉచ్చారణ తెలియడం కష్ట
మైంది కాని క్రమంగా యిది ఒక మోస్తరు ప్రాకృతం
అని అర్థం చేసుకోవడం మొదలుపెట్టింది ఇప్పుడు
జంతువును పూర్వానికి మల్లే అందరూ వచ్చి చూడ
డానికి వీలులేదు దాన్ని చూడటానికి టిక్కెట్లూ,
వేళా రెండూ పెట్టారు దొడ్డిలోనుంచి ఒకసారి చూచి

వెళ్ళిపోతే కొంత, ఇనుప కటకటాలదాకా వెళ్ళి కొంత సేపు చూడవలెనంటే మరికొంత మెక్కువ పోయి దానితో మాట్లాడవలెనంటే పది రూప్యాలు చెల్లించవలె ఈ రీతిగా రోజుకు షుమారు వంద పౌండ్ల ఆదాయం తేలుతోంది

కొందరు ఒక విషయం కనిపెట్టారు, ఆ జంతువు నిద్రయే పోదని ఆహారంమాత్రం రోజుకొకసారి ప్రొద్దున్నే స్నానంచేసి తింటుందని నిద్రపోవాల్సి మంచంమీద పడుకుంటుంది లది చేసే చేష్టలు చాలా విపరీతంగా ఉన్నవి అది శిరస్సు నేలనుంచి కాళ్ళు పైకెత్తి కొన్ని గంటలల్లే ఉంటుంది ఒకొక్కప్పుడు ఎడమకాలి మడమ ఆసనము క్రింద నుంచి కుడికాలు మడమ సరిగా దాని పైనిబెట్టి ఊపిరిపీల్చి బిగబట్టి అల్లే వుంటుంది ఇట్లా రెండుమూడు గంటలు లదే పనిగా ఉంటుంది అప్పుడెవరు మాట్లాడించీ యేమీ లాభంలేదు

పండితులు దానితో చేసిన ప్రసంగాలు కొన్ని పత్రికలలో ప్రచురింపబడ్డవి యింకా వ్రాయబడుతున్నవి ప్రతి పత్రికలో గూడా యీ రోజుల్లో యీ ప్రసంగాలు లేకుండా ఉండవు యూరపు మొత్తంమీద అన్ని దేశాలలో Horse man గుఱ్ఱపు మనిషి అని అతని బొమ్మలు వేయడం, అతనిని గురించి వింతగా వ్రాయడం పండితు లతనితో చేసిన ప్రసంగాలు వివరించి

ముద్రించడం, ప్రగతి పత్రికా చేస్తున్నది జనం ఎగబడి
ావి చదువుతున్నారు రోజురోజుకీ రకరకాల వార్తలు
దేశం మీాద ప్రబలినై

పండితులు మీాది యేదేశం ?

గుఱ్ఱపుమనిషి నాకు తెలియదు *

పం మీారెవరు ?

గు నాకు తెలియదు

పం మీారెక్కడనుంచి వచ్చారు ?

గు నాకు తెలియదు

పం ఇక్కడికి ఎల్లా వచ్చారు ?

గు నాకా సంగతులేమీా తెలియడంలేదు ఏదో
జ్ఞాపకం ఉన్నట్లే ఉందిగాని అన్నీ మఱచి పోయినాను

పం మీా పేరేమిటి ?

గు ఆ, ఆ! జ్ఞాపకం వస్తోంది హాహా—పూర్తిగా
జ్ఞాపకం రావడంలేదు

పం మీాకు సంస్కృతము యెట్లా వచ్చును ?

గు ఎల్లా వచ్చేదేమిటి? దాన అంతట అదేవచ్చు

పం మీా దేశంలో అందరూ సంస్కృతమే మాట్లా
డతారా ?

గు ఆ మాట్లాడుతారనే అనిపిస్తోంది కాని మా
దేశమేదో జ్ఞాపకం రావడంలేద

---

*ఇక్కడనుంచి రచయిత పాఠకుల సౌకర్యం కోసం సంస్కృత
మును వదలిపెట్టి తెలుగునే ఉపయోగించాడు, సం

పం మీ జాతి (nation) ఏమిటి ?

గుఱ్ఱపుమనిషి ఆలోచించి దీనికి సమాధానం చెప్ప లేదు

మరొకరోజున పండితులిట్లు ప్రశ్నించారు

పం మీరు మీ దేశంలో లండను అన్నపేరు విన్నారా ?

అంతలో ఒక జర్మను పండితుడు 'మీరు బెర్లిను పేరు విన్నారా' అని అడిగాడు ఒక ఫ్రెంచి ఆయన 'ప్యారీ' పేరు విన్నారా' అని అడిగాడు గుఱ్ఱపుమనిషి వాళ్లవంక ఆశ్చర్యపోయి చూచాడు. ఇంతలో ఒక పండితుడు 'మీ పేరు హాహా హూహూ అనా? అన్నాడు అంతలో గుఱ్ఱపు మనిషి ఆశ్చర్యపోయినట్లు కొరా వులించి కండ్లు పెద్దవిచేసి లేచి నిలుచుండి వొడల లంతయు విరుచుకొని అంతలో దుఃఖము పొందినట్లు కనపడ్డాడు, అతని నోటివెంట 'అథ కిం' అని యంత్రము లేకుండా వచ్చినమాట పెద్దఉరుమువలె వినిపించింది

అప్పటినుంచి పండితులుమాత్రము అతనిని హాహా హూహూ అని చెప్పటం మొదలు పెట్టారు అది పెద్ద పేరవడం చేత దాన్ని హాహూ అని ఆ పేరును క్లుప్త పరిచారు నీపేరు హాహా హూహూ కాదా? అని అడిగిన పండితుణ్ణిచూచి తక్కిన వాళ్ళందరూ ఆశ్చర్య పోయినారు, ఈయన కెట్లా తెలిసిందా అని ఆయన హిందూదేశంలో ముద్రింపబడ్డ సంస్కృతలిపి శబ్ద

కుంజరిని చూచి తెలిసికొన్నాడు దానిపక్క యిది ఒక
గంధర్వుని పేరిన వాడ ఉన్నది గంధర్వుడంటే అది
ఒక జాతిమనిషి అనుకొన్నాడు అంతకన్న యెక్కువ
పరిశోధన చెయ్యలేదు ఈ సంగతి ఆయన తక్కిన పరి
శోధకులతో జెప్పగా వాళ్ళు కొంతసేపాలోచించి
గంధర్వుడనగా దేవయోని అని వుండుట చేత, దేవ
యోని అనగా దేవతల కన్న కొంచెము తక్కువవాళ్ళు
గనుక అసలు దేవతలే లేరు అన్న ప్రబల విశ్వాసంలో
ఆ సిద్ధాంతాన్ని నిరాకరించారు కాని వీడి ఆకారం
మాటలూ చూస్తే ఆ పుస్తకాలల్లో గంధర్వులను
గురించి చెప్పినవన్ని సరిపోతున్నవి

పండితు లందరూ రహస్యాలోచన సభ చేశారు
సభలో యీ విషయ మందరు పండితులకూ పొక్క
నియ్యలేదు కొంతమంది పెద్దపెద్ద పండితులుమాత్రమే
పోగుపడి, ఈ వ్యక్తి ఒక గంధర్వుడనీ, హిందువులు
విశ్వసించే దేవతలలో వీడొక జాతివాడనీ తెలియజేయ
వచ్చునా అనే విషయాన్ని గురించి విచారించారు ఈ
విషయం తెలియజేస్తే చాలా నష్టాలున్నాయని తలం
చారు వెంటనే యీ సంగతి గవర్నమెంటు చేతుల్లోకి
వెళ్ళిపోయింది పండితులందరూ గుమిగూడి అందరు
కూడా యీ రహస్యం బయటకు చెప్పమని ప్రమా
ణాలు చేశారు కాంటరుబరీ ఆర్చిబిషప్పు యీ విష
యం తెలియకూడదన్న రహస్యసభకు అగ్రాసనాధిపతి

ఉన్నారు వాళ్ళ ఉద్దేశం కూడా యీ విషయాన్ని సమగ్రంగా పరిశోధించేసి అది నిజమైతే లోకానికి తెలియజేయవచ్చునని. ఒకవేళ యీవ్యక్తి గంధర్వుడు కాదేమో! వృథాగా యితడు గంధర్వుడని ప్రకటిస్తే అనవసరపు విశ్వాసాలు ప్రబలించిన వాళ్ళం కావచ్చునని వాళ్ళందరూ ఊరకున్నారు పండితుల్ని యీ విషయమింకా పరిశోధించవలసిందని ఆజ్ఞాపించారు వాళ్లూ సరేనన్నారు ఇతడు గంధర్వుడు కాడనేందుకు ఒక్క ప్రబల హేతువున్నది గంధర్వులకు రెక్కలుంటవి వాళ్ళు ఆకాశాన యెగురుతారు, వాళ్ళు గొప్ప అందగాళ్ళు ఇతని యందీ విషయాలు కన్పించట్లేదు ఇందుచేత వాళ్ళందరూ గంధర్వుడు కాదనే తీర్మానించారు పైగా అది అసంభవమైన విషయం

౨౫

జర్మనీలో ఒక పెద్ద భాషా శాస్త్రవేత్త ఉన్నాడు ఆయన గుర్రం మాట్లాడుతుందన్నప్పటినించీ పెద్ద సందేహం పడ్డాడు ఫ్రాంసులో మరొక పశుశాస్త్రవేత్త ఉన్నాడు ఆయనా గుర్రం మాట్లాడుతోందంటే సందేహమే పడ్డాడు ఇద్దరికీ ఆ విషయంలో విశ్వాసం లేక పోయింది ఎట్లా వుంటుంది? ఇద్దరూ గొప్ప శాస్త్రవేత్తలు మొదటిఆయన మనుష్యులు ఉచ్చరించే శబ్దాలు ఉచ్చరించడానికి మనుష్యుని ముఖావయవములు ఒక

ప్రత్యేక లక్షణంతో సృష్టింపబడ్డవి గనుక యీశబ్దాలు ఉచ్చరింపబడతవి దంత్యములు, తాలవ్యములు, ఆ అవయవాల పరిమాణం మనుష్యులకున్నట్లే ఉండాలి లేకపోతే ఆ ధ్వని ఉచ్చరింపబడదు అనే విశ్వాసం ఆయనకి గట్టిగా ఉంది ఆయన మరొక గొప్ప భాషాశాస్త్రవేత్తతో యిట్లా అన్నాడు 'చూడండీ, ఒకడికి పెదవులు లావైతే, నాలుకకొస లావైతే, దవడలు లావైతే, వాళ్ళ ఉచ్చారణముద్దగా ఉంటుంది ఆ లావే యెక్కువైతే ఆ ధ్వనియే పలుకదు అందుకనేకదా పశువులు మనం ఉచ్చరించినట్లు ఉచ్చరించలేవు పైగా మనుష్యుని కంఠధ్వనియందే ఒక మార్దవం వుంది జంతువుల గొంతు బిలాలు కఠినమైన ధ్వనిని పుట్టించేందుకు పనికివస్తవి శబ్దరూపంగా వచ్చే ధ్వనులకు ఆ కంఠ బిలాలు పనికిరావు" అన్నాడు ఆయన యింకా యిట్లా అన్నాడు "ఆ గుర్రం ధ్వని దూరానుంచి మాటలల్లే వినబడుతుందనీ, దగ్గరకు పెద్ద మోతగా వినబడుతుందని, పత్రికలలో చదివాముగదా, దగ్గరకు మోతగా వినపడటం మాత్రమే నిజమై ఉంటుంది తక్కినది మనవాళ్లు కల్పించి ఉంటారు" అనగా ఆ రెండో పండితుడు మరి 'పత్రికలలో ప్రసంగాలే ప్రకటిస్తున్నారే!' అన్నాడు మొదటి ఆయన 'అదంతా కల్పన అనుకోవలసివస్తుంది' అన్నాడు

పశుశాస్త్రవేత్త కూడా విశ్వసించలేదు ఆయన

పశువులయొక్క మెదళ్ళు చాలా పరిశీలించాడు ఆ మెదడులలో మనుష్యజ్ఞానికి సంబంధించిన అణువులేమీ కనుపించ లేదు మనుష్యజాతి మెదడు వేఱు, పశుజాతి మెదడు వేఱు ఈ రెంటికీ సంబంధము లేదు పశువు తలలో మనుష్యుని మెదడు ఉండదు "నేను అనేక వానరముల మెదడులు కూడా పరిశీలించాను వాటి మెదళ్లు మనుష్యులు మెదడుకి కొంచెము దగ్గరగా ఉంటవి Suppleness (మెత్తదనము) వాని మెదడులో కూడా వుంది గుఱ్ఱపుతలలో అట్టి జ్ఞానముగల మెదడు పెట్టుటకే వీలు లేదు దానితలలో మెదడుండే స్థలముల యొక్క పరిమాణానికీ, మనుష్యుని తలలో మెదడున్నడే ప్రదేశ పరిమాణానికీ కూడా సంబంధం లేదు మీారే చూడరాదా? మనుష్యునితల యింత డిప్పకలది గుఱ్ఱపు తలకు అటువంటి డిప్ప లేదు మనుష్యుని తలకూ,యితర పశువుల తలలకూ చాల భేదమున్నది మనుష్యుని శిరస్సుమీాద వెంట్రుకలు మొలస్తవి వృద్ధి పొందుతవి ఈ వెంట్రుకలు మొలచుటకు తగినశక్తి మనిషి శిరస్సులో ఉంది అది కొంతవఱకు అతని మెదడు స్వభావము కూడాను పశువులకు తలమీాద వెంట్రుకలుండవు గుఱ్ఱానికీ సింహానికీ ఉన్నా అది జూలుకాని వెంట్రుకలు కావు ఆ జూలు మెడమీాద ఉంటుంది ఎన్నివిధాల ఆలోచించినా ఇది అసంభవమైన విషయం"

ఇది పశుశాస్త్రవేత్తయొక్క వాదన ఈ యిరు

పురీ లండను బయలుదేరారు భాషాశాస్త్రవేత్త లంగను ముందరచేరాడు పండితుల నందరినీ కలుసుకొన్నాడు అందులో పండితులు చాలామంది భాషాశాస్త్రవేత్తలు కూడాను వారు యీయన చెప్పిన మాటలు ఒప్పుకొన్నారు ఆభ్యంతర ప్రయత్నమూ బాహ్యప్రయత్నమూ రెండూ జరిగితే గాని శబ్దోచ్చారణ జరుగదు అందులో స్పృష్ట ఈషత్స్పృష్టాలూ- ఇది మనుష్య జ్ఞానముతో కూడిన వ్యవహారం ఈ హాహాహూహూకి ఉన్నది గుఱ్ఱపుతలకాయ ఈ విషయం విచారించవలసిందే నన్నారు

భాషావేత్త మీరు చాలారోజులు ఆ మృగంతో (పండితులిక్కడ 'మృగంతో' అనవద్దు ఆయనతో అనవలసింది అన్నారు) సరే, ఆయనతో మాట్లాడారు మీరు దూరంగా నుంచొని మాట్లాడారా? దగ్గరగా వెళ్ళి మాట్లాడారా? మాట్లాడితే ఆ మృగం - కాదు - ఆయన దంతములు గాని నాలుక గాని చూచారా? అవి యెట్లా ఉన్నవి ?

పండితులు మేము చూడలేదు ఆయన నోటినుంచి వచ్చేధ్వని పెద్దదిగా రావడం మూలంగా ఆ పెద్దధ్వనిలో మాకా అక్షరాలు విస్పష్టంగా వినిపించలేగి. కాబట్టి మేమాయననోటికి ధ్వనితగ్గించే యంత్రాలు పెట్టాము అంగ చేత ఆయన యంత్రంలో మాట్లాడుతాడు గనుక మేమాయన దంతాలూ జిహ్వా పరిశీలించడం

యెప్పుడూ పడలేదు

భాషావేత్త మరి ఆయన ఆవలించగానైనా యెప్పుడూ మీరు చూడలేదా?

పండి మేము చూడలేదు ఆయన రెండు మూడు సార్లావలించాడు. ఆ ఆవలించటం ఆయన నిల్చున్నప్పుడే జరిగింది ఆయన ఎనిమి దడుగుల యెత్తుమనిషి. మేము తలలెత్తినా ఆయన నోరు కనిపించలేదు.

భాషా నా ఉద్దేశంలో యిదంతా ఏదో ఒక కిమ్మి కగా ఉంది ఏ దేశంలోనైనా ఎనిమి దడుగుల పొడుగు మనిషి ఉంటే ఉండవచ్చు అటువంటివి యిప్పుడు ప్రపంచకంలో యెన్ని చిత్రాలు జరగటం లేదు? ఇదీ అట్లాగే జరిగితే వాడు యేదో యంత్రంతో చేసిన గుర్రపు తలకాయవంటిది అమర్చుకొని వచ్చాడేమో! మీరు దగ్గరకువెళ్లి యెప్పుడైనా పరిశీలించి చూశారా?

పండి చూడలేదు. దగ్గరకు వెడితే ఏమి అపాయం జరుగుతుందో అని అందరూ అనడం మొదలుపెట్టారు మాకు మాత్రం ఆ భయం కలుగ లేదు.

భాషా వచ్చిన తరువాత ఆయనవల్ల యెవరికన్నా అపకారం జరిగిందా?

పండి ఏమీ జరగలేదు

భాషా మీరు యినుపకటకటాల్లోకి పోయి ఆయన దగ్గర యెప్పుడైనా కూర్చున్నారా?

పండి కూర్చున్నాము అప్పుడూ ఆయన మా

ఏమీ అపాయం చేయులేద

భాషా: అయితే సాధువన్నమాట ఆయనవల్ల అప
కార మేమీ శంకించ నక్కరలేదు మనం పోదా
మాయన దగ్గరకు వెళ్ళి నోరు తెరవ మందాము
అప్పుడు పరీక్షిద్దాము

పండి: ఇట్లా అనడం మర్యాద కాదు

భాషా: మీ మాట నాకు చాలా క్రొత్తగా ఉన్నది
ఒక పెద్ద మనిషిని గురించి మాట్లాడినట్లుగా మాట్లాడు
తున్నారు ఇది చిత్రంగా ఉంది పైగా యిది శాస్త్రీ
యమైన విషయం ఆయనకి మీరు నచ్చ చెప్పండి
శాస్త్రవిషయిక మైన యొక యదార్థం తెలుసుకోనేందుకు
జ్ఞానముకల సర్వజంతువులూ పాటుపడవలసినదే కదా!
పైగా ఆయన దంతములు తాలువులూ మొదలయినవి
గుర్రపువివలె ఉంది ఆయన యిట్లా మాట్లాడ గలిగితే
మనము లోకంలో ఉన్న సర్వజంతువుల చేతా మను
ష్యులు మాట్లాడే భాషలు మాట్లాడించవచ్చును గదా!

పండి: నిజమేగాని మనం యీ విషయం శాస్త్ర
మనీ, ఇది యదార్థము కొఱకు పరిశోధన అనీ అను
కొంటున్నాము ఆయన గూడా అట్లా అనుకోవద్దూ!
ఆయన ముఖము మాము పరిశీలించవలెనంటే ఆయన్ని
పడుకో మనాలి నోరు తెరవమనాలి ఆయన కది
అగౌరవ మనిపించవచ్చు మొన్న ఒక విషయంలో
చూచాను ఆయన చేతిలోనుంచి యేదో వస్తువు నేను

తీసుకొన్నాను అప్పుడాయన కోపంగా చూచాడు, అడక్కుండా తీసుకొన్నానని, అది మర్యాద లక్షణంగా లేదని అటువంటివాడు యిల్లా చెయ్యమంటే ఒప్పుకోడు

భాషా అయితే ఆయనకు క్లోరోఫారం మొదలైన వస్తువులేవైన యిప్పించి ఆయన్ని నిద్రపుచ్చాలి అప్పుడు గాని మన పరిశోధనకు వీలుండదు

పండి మన ఔషధాలు ఆయన శరీరంమీద యెంత వరకు పనిచేస్తవో అది సందేహగ్రస్తమైన విషయము ఎందుకంటే ఆయన చేతులక్రింద వెనుక భాగాన రెండు పొడుగాటి గాయాలున్నవి అవి మానుపుద్దామని ఆయన నిద్రపోయిన మొదటి పదిహేనురోజుల్లో మందులు వేశారట అవి నిమ్మళించలేదు ఆయన మేలుకొన్న తరువాత ఆ మందు లెవరూ వెయ్యలేదు ఆ పుండ్లు అట్లాగే ఉన్నవి ఆయన పండ్లు తింటాడే గాని యెందుకు తింటాడో తెలియదు ఆయన శరీరం యెప్పుడూ మలవిసర్జన చెయ్యదు ఆయన్ని మొట్ట మొదటిరోజున వీధిలో పడియుండగా చూచి నప్పుడు వైద్యులు ఆయన హృదయాన్ని నాడినీ పరీక్షచేశారట వానియందు మనుష్యులకు మల్లే స్పందన యెక్కడా కనిపించలేదట క్లోరోఫారం ఎక్కించడానికైనా వీలెల్లా ఉంది? ఆయన ఆ గొట్టము ముక్కు దగ్గర పెట్టుకోవలె గదా! పోయి అడిగితే ఒప్పుకుంటాడని తోచదు అడి

గించండి చూదాం

భాషా విశారదు చెప్పినట్లుగా ఆయన అంత మర్యాద గలవాడు, జ్ఞానము కలవాడున్నూ అయితే తప్పకుండా ఒప్పుకుంటాడు కాని ఆయన భాష నాకు రాదు కనుక మీరు నామాటలు ఆయనకు ఆయన భాషలో తర్జుమా చేసి చెబితే ఆయన ఒప్పుకుంటారని తోస్తుంది పైగా యిది శాస్త్రం (Science) యదార్థాన్వేషణం (Search after truth)

అని అందరూ కలిసి హూహూ దగ్గరకు వెళ్లారు అప్పుడు హూహూ ప్రాణములు బిగబట్టి కూర్చున్నాడు అప్పుడు ఆ పండితుడు ఆ కూర్చున్న పద్ధతి పద్మాసన మనీ, ఆ వాయువు బిగించుట ప్రాణాయామ మనీ, ఆయన తనతో జెప్పాడని చెప్పాడు ఈపద్ధతిగా ఆయన నెలనాళ్ల క్రింద మూడు నాలుగు గంటలు మాత్రమే ఉండే వాడనీ యిప్పుడది రోజుకు పదెనిమిది గంటలు చేస్తున్నాడనీ చెప్పాడు

౬

మయినాడు ప్రొద్దుటికి ఫ్రెంచి పశుశాస్త్ర వేత్త దిగాడు ఆయన భాషావేత్తతో కలిశాడు ఒకరితో నొకరికి పరిచయం కలిగింది

పశు మీకు కలిగిన సందేహామే నాకూ కలిగింది పశువుల శిరస్సులలో మెదడు మనుష్యుల కున్నటు

వంటి జ్ఞానాన్ని కలిగి వుండటం అసంభవం

భాషా అవును నిజమే మనం శబ్దాలు ఉచ్చరించే టప్పుడు ప్రయత్నం చేస్తాము ఆ ప్రయత్నము మనకు తెలియకుండానే జరుగుతుంది ఏ శబ్దం ఉచ్చరించేం దుకు ఎంత గాలి మనము నాభిదగ్గరనుంచి పుట్టించాలో అది కంఠములో ఎంత బిగబట్టాలో, ముఖంలోకి రా నిచ్చిన గాలి, తావులకో దంతాలకో, ఊర్ధ్వభాగానికో యెక్కువ తగిలించాలో తక్కువ తగిలించాలో, ఇగంతా మన మెదడులో వున్న జ్ఞనాన్నిబట్టి మనకు తెలియ కుండానే జరిగిపోతూంటుంది

పండి అవును వీటినే సంస్కృత వైయాకరణులు స్పృష్టమనీ, ఈషత్స్పృష్టమనీ, సంవాదమనీ, వివాద మనీ మొదలుగా అంటారు

భాషా వాళ్లు యే పేరుపెడితే నేమి? జరిగే ప్రయత్న మది

పశు వీటన్నిటికీ సంస్కృతంలో పేర్లున్నవా? అయితే ఆ భాష వ్రాసిన వాళ్ళు గొప్ప శాస్త్రజ్ఞులన్న మాటే

పండి వాళ్లైనదానిలో మనమే మూలల అవుదుము?

భాషా అవుదుమో కామో అదంతా యెందుకు గాని, యీ ప్రయత్నాలు—

పండి బాహ్యాభ్యంతర ప్రయత్నాలు, తాల్వాది స్థానాన్నే బాహ్య ప్రయత్నమంటాం

పశు మీ పారిభాషిక పదాలట్లా ఉంచండి ఆ ప్రయత్నం జ్ఞానం ఉంటేనేగాని కలగదు ఆ జ్ఞానం పశువుల ుద లలో ఉండదు

భాషా మీ శాస్త్రమూ, మా శాస్త్రమూ, రెండూ రెండూ మార్గాల ,తున్నా అవి గుర్తించిన యాథార్థ్య విషయం మాత్ర మొకటే

పశు అసలు పశువుల నెత్తురులో మనుష్యుల నెత్తురులో నున్నంత చుఱుకు లేదు

పండి ఆ సంగతి కిక్కడ ప్రసక్తి కలుకదు ఎందుకంటే హాహూగారి దేహం మనుష్య దేహము వంటిదే మనుష్యదేహంకన్న కూడా యెక్కువ సుకుమారమైనది మెత్తనైనది మనుష్యుల శరీరాల్లోవున్న నెత్తురులో చుఱుకు యాభై పాళ్ళుఉంటే ఆయన శరీరంలో వంద పాళ్ళు ఉంటుంది ఇంక మీరిద్దరూ ముఖావయవాలను గురించి, మెదడుయొక్క గుణాలను గురించీ ఆలోచించవచ్చు

భాషా మీకు అనవసరంగా కోపం వస్తున్నది మేము శాస్త్రవిషయికంగా చర్చ చేస్తున్నాం గాని మీ యశ్వముఖుని కవమానకరంగా ప్రసంగించడం లేదు

పండి (యాృ! ఒక్క విషయం ఆయన మాట్లాడుతున్నాడు ఆ మాట్ల దేది సంస్కృతభాష అని నాకు తెలుసు ఆయన మాట్లాడే భాషవంట భాష నే నే

సంస్కృతగ్రంథాల్లోను చూసి లేద. అంత మనోహర మైన భాష మాట్లాడతాడు. ఆయన యెంత గొప్ప పండితుడో తెలియలేక ఆయన అట్లా మాట్లాడుతాడంటే ఆయిన ముఖావయవాలు అట్లా మాట్లాడేందుకనుగుణముగా ఉన్నవన్న మాటే గదా! అటువంటి జ్ఞానం ఉండేందుకు ఆ మెదడు ఉన్న పదార్థం అనువైనదని యేగదా! ఈ విషయం సామాన్యమైన జ్ఞానమునకే అనుమేయ మవుతూండగా (ఊహించదగినది) మీ రింత పరిశోధన చేయలి ఉన్నం బాగాలేదు

భాషా మేము పరిశోధిస్తాను చేసె ఆ విషయ ంకాంచి ఆయన వదనంలో అవయవాలు మనుష్య ముఖావయవాలకన్న భిన్నంగా ఉండి ఆ శబ్దములుచ్చరింప చేడుతున్న వేమో అన్న విషయం

పశు నేనూఅదే ఆయన తలలో వున్న మెదడు మనుష్యుల మెదడుకి దగ్గరగా ఉంటుందేమోనని చూడాలి

పండి ఆ చూడటమెట్లా తటస్థిస్తుంది

పశు ఆయనకు క్లోరోఫారమిస్తే ఆయన మెదడు భాగం శస్త్రముతో తెఱచిచూచి పరీక్ష చేయవలెను

పండి శస్త్రము చేయడం కూడానా? ఆయనకు క్లోరోఫారమే మెక్కుదేమో! పైగా అది ప్రాణాపాయం జరగవచ్చు ఆయన మనదేశంలో కొన్నాళ్లు ఉంటే ఆయన దేశమేదో, ఆయన యెవ్వరో కనుక్కో-

వాలని ఉంది అయనవల్ల మహావిషయాలు కొన్ని బయటపడతవని ఉంది ఆయన జ్ఞానాన్ని దానిలోతును కనిపెట్టకుండా అల్పమైన ఆయన శరీరావయవాలను పరిశీలన చేస్తాము, దానివల్ల యేదో జ్ఞానాభివృద్ధి చేస్తామంటారేమిటి ? అసలాయన జ్ఞానం మనుష్యజ్ఞానానికి అతీతంగా కనిపిస్తోంది ఆయన మెదడు మనుష్యుల మెదడుకన్న చాలా భిన్నంగా ఉండి ఉండాలి ఆయన కంఠబిలం తప్పకుండా పెద్దదే ఆయన గొంతుక చూడలేదా ? గజ్జపు మెడ యంత లావున్నది ఆయన దవడలూ, దంతములూ నాలుకా చాల లావైనవే అయి ఉండవలె లేకపోతే ఆయన మాట్లాడుతుంటే బొంయి మని అంతధ్వని పుట్టదు సమీపానికి ఆ ధ్వని విస్పష్టంగానూ ఉండదు ఆ విషయంలో పరిశోధన అక్కర లేదని నా ఉద్దేశం

భాషా మీకూ మాకూ ప్రధానవిషయాలలో కొంత భేదం ఉన్నది మీరు ప్రతిదీ ఊహించమంటారు మేము ప్రయోగం (Experiment) చేసి చూడవలెనంటాము అది యదార్థం కాకపోవచ్చు మేము ప్రత్యక్షంగా విషయమును చూచి పరిశీలిస్తాము గనుక మా పరిశోధన యెప్పుడూ యదార్థమే అవుతుంది

వండి మేము ఊహిస్తామంటే వెఱ్ఱి మొఱ్ఱిగా ఊహించముగదా ఒక హేతువును పురస్కరించుకొని యే ఊహిస్తాము మేము ఏ విషయాలను ఆధారం

చేసుకొని ఊహిస్తామో ఆ విషయాలలో దోషం ఉంటే మా ఊహ తప్పవచ్చు మీ రది చెప్పండి దోషము ఉంటే మీవిషయంలోకూడా వుండవచ్చు మీరూ విషయం పరిశీలించి చూస్తారు ఆ పరిశీలించడంలో కొన్నింటిని సమగ్రంగా పరిశీలించ లేకపోవచ్చు అప్పుడు యాదార్థ్య పరిజ్ఞానానికి భంగము కలుగుతుంది

పండితు లిట్లా వాదించగానే భాషా పశు శాస్త్ర వేత్తలు మీకూ మాకూ అభిప్రాయ భేదం ఉందని చెప్పి వాదన ముగించి వెళ్ళిపోయినారు పండితుడు హాహూ దగ్గరకు వెళ్ళాక భాషా పశు శాస్త్ర వేత్త లిద్దరూ ఒక చోట కూర్చొని మాట్లాడుకోవడం మొదలెట్టారు క్లోరోఫారం యిప్పించడం వఱకు యిద్దరూ ఏకీభవించారు క్లోరోఫారం యిచ్చిన తరువాత పశుశాస్త్ర వేత్త తల తెఱచి మెదడు పరీక్షించుకొంటాడు భాషా వేత్త ముఖావయవాలు పరీక్షించుకొంటాడు కనుక అతనికి క్లోరోఫారం యిప్పించటానికి ప్రయత్నం చెయ్యాలి అనుకొన్నారు ఆ చెయ్యటానికి ఆ మృగానికి తెలియకుండా చేస్తేనే మంచి దనుకొన్నారు పండితుడు పోయి చెబుతాడేమో నని భయపడ్డారు మళ్లీ ఆ మృగాన్ని గుఱించి పండితుడికి గొప్ప అభిప్రాయం ఉంది గనుక అది ఒక విధమైన మర్యాదా భంగంగా ఉంటుందని, చెప్పడనికూడా ఆలోచించారు

ఆయన నివసించే గృహం మొట్టమొదట పరిశీ

లించా లనుకున్నారు ఇద్దరూ వెళ్ళారు, పరిశీలించారు రెండు మూడు రోజులు దివారాత్రాలు మేలుకొని ఆ మృగం చేసే పను లన్నీ జాగ్రత్తగా పరిశీలించారు ఆ మృగం రాత్రిళ్ళు రెండుజాము లప్పుడు రెండు మూడు గంటలు కళ్లు మూసుకు నిద్రపోతున్నట్లుగా పడుకొం టుంది ఆ సమయం తమ కార్యాని కనుకూలంగా ఉంటుందని గ్రహించారు

రోజూ వ్యవహారం యథాప్రకారంగా జరుగుతోంది జనం వస్తున్నారు చూచిపోతున్నారు పండితులు వస్తు న్నారు ప్రసంగిస్తున్నారు భాషా పశు శాస్త్రవేత్తలు కూడా రోజూ వస్తారు అటూ ఇటూ చూస్తారు ఏదో ఆలోచిస్తున్నట్టు కనబడతారు వెళతారు

తరువాత పదిహేను రోజులకు ఒక రోజున రాత్రి రెండుజాము లప్పుడు యాభైమంది మనుష్యులు గుమి కూడి సద్దులేకుండా హాహూ యింటికి వచ్చారు చీమ చిటుక్కుమంటే వాళ్లల్లో వాళ్లు ఉద్వేగం పొందుతు న్నారు అందులో ఒకడు వచ్చి తలుపుతాళం, ధ్వని లేకుండా తీశాడు నాలుగు రోజులనుంచీ ఆ తాళంలో నూనె పోస్తూ వచ్చారు అందుచేత తాళం ధ్వనిలే కుండా తిరిగింది ఆరుగురు మనుష్యులుమాత్రం లోప లికి వెళ్ళారు మళ్ళీ తాళం వేశారు తక్కిన జనమం దరూ కటకటాలకు బయట నిలుచుండి రివాల్వర్లు బారులుచేసి అట్టిపెట్టారు లోపల ప్రవేశించిన ఆరు

గురు రివాల్వర్లు చేతులలో పుచ్చుకొని జాగ్రత్తగా
అతని సమీపించారు ఆ వేళకు వాళ్ళ అదృష్టవశాత్తు
హాహూ రెండు చేతులు పొట్టమీద దగ్గరగా పెట్టి
ఉన్నవి కాళ్లు రెండూ దగ్గరగా పెట్టివున్నవి ఆ ఆరు
గురిలో యిద్దరు కన్నుమూసి కన్ను తెరిచేటంతలో
రెండు పెద్ద యినుప సంకెలలు కాళ్ళకొకటి, చేతుల
కొకటి తగిలించారు ఆ సంకెలలు మహా బలిష్ఠమైనవి
అవన్నీ బలిష్ఠమైన ఉక్కు తీగలతో చేయించారు
పాతికమంది మనుష్యులబలము కలవాడైనా వాటిని
సాగతియ్య లేడు

అవి తగిలించినంతనే హాహూకళ్లు తెరిచాడు—తెరి
చిన వెంటనే గది ఎలక్ట్రిక్ దీపాలు అతని కళ్ళమీదికి
ఫోకసు చేశారు, ఆయన నిశ్చలంగా పడుకొని అందరి
వంకా చూశాడు వెంటనే ఆయన పడుకొన్న గది
అంతా పెద్ద వెలుతురు వ్యాపించింది అంతలో వారిలో
ఒక పండితుడు కనిపించాడు అతడు హాహూ చెవిదగ్గర
యిట్లా అరిచాడు "నీ చేతులకీ, కాళ్ళకీ శృంఖలాలు
వేశాము నువ్వు కదిలితే నిన్ను చంపివేస్తాము మా
శాస్త్ర పరిశోధనకొరకు నీకో మత్తుమందు పెడుతు
న్నాము మీరొక గంట రెండు గంటలసేపు మత్తులో
ఉంటారు మీకు ప్రాణాపాయము లేదు కనుక ప్రతి
ఘటించకుండా ఉంటే మీ మర్యాదా, మా మర్యాదా
దక్కుతుంది"

వెంటనే యిద్దరు డాక్టర్లు దగ్గరకువచ్చి ఆయనకు క్లోరోఫారము ఇవ్వటానికి మొదలుపెట్టారు హాహూ కళ్ళుత్రిప్పి అందరివంకా చూచాడు. ప్రక్కను మేయరు నిలుచున్నాడు అతనికి వెంటనే తెలిసింది ఇది అధికారుల అనుమతితో జరుగుతున్న పని అని ఆయన వెంటనే కళ్ళుమూసుకొన్నాడు డాక్టర్లు క్లోరోఫారం పంప్ చేస్తున్నారు ఒకడాక్టరు నాడిచూడటం మొదలు పెట్టాడు పావుగంటసేపైన తరువాత స్మృతి ఉన్నదో లేదో చూచారు హాహూ కన్నులు తెరిచాడు మళ్ళీ పావుగంటసేపైంది స్మృతి పోయిందేమోనని మళ్ళీ చూచారు హాహూ మళ్ళీ కళ్ళు తెరిచాడు ఈ క్రియా కలాపం ఒక గంటసేపు జరిగింది హాహూ కళ్ళు తెరిచి చూస్తూనే ఉన్నాడు అందులో భాషాశాస్త్రవేత్తకు ఒక అనుమానం తగిలింది ఆ మృగం అసలు గాలి పీల్చకుండా బిగబట్టిందేమోనని క్లోరోఫారండబ్బా వెనక్కితీసి అతని ముక్కుదగ్గర వ్రేలుపెట్టాడు గాలి ఆడడంలేదు. డాక్టర్లు హృదయం పరిశీలించారు హృదయంలో స్పందనంలేదు నాడిచూచారు నాడి ఆడటం లేదు హృదయం ఆగిపోయింది కృత్రిమ శ్వాసం కలిగించా లనుకొన్నారు (ఆర్టిఫీషలు రెస్పరేషను) అయ్యో! అపాయ మనుకొన్నారు వీళ్ళందరూ గాబరా పడుతుంటే హాహూ కళ్ళు తెరిచాడు అందరూ ఆశ్చర్యపోయినారు వైద్యులు హృదయమూ, నాడి మళ్ళీ

పరీక్షచేశారు వాని రెంటిలోనూ కదలిక లేదు హాహూ కళ్ళు మాత్రము తెరిచి వుంచాడు.

౭

డాక్టర్లును, మేయరును ఏమాలోచించుకొన్నారో కాని వెంటనే ఆయన చేతులకి కాళ్ళకి సంకెళ్ళు తీసి వేసి, అందరూ బయటికి వెళ్ళిపోయినారు బయట రివాల్వర్లు పుచ్చుకొని నిలుచున్న యేభైమంది సైనికులూ వారి వెంటబడి పోయినారు ఇద్దరు శాస్త్రవేత్తలు ఇద్దరు డాక్టర్లు కూర్చొని తరువాత యేమిచేయవలయునో ఆలోచించ మొదలెట్టారు మేయరు తనకు పని వుందని వెళ్ళిపోయినాడు ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు ఆ విషయం నిరాశ చేసుకొన్నాడు జర్మని శాస్త్రవేత్తకింకా నిరాశ కలుగలేదు

జర్మను శాస్త్రజ్ఞుడు ఒకవేళ ఆయన మేలుకొన్నప్పుడే తలకోసి మెదడు తీసిచూస్తే యెట్లా ఉండేదో

డాక్టరు అది అపాయంకాదా! మనిషి చచ్చిపోతే ?

జ శా ఇంకా మనిషి అని మీకు అనుమానం ఉందా ?

డా అవునో కాదో తెలియకుండా వుంది నేను గ్రీక్ మిథాలజీ చదివాను హిందూ మిథాలజీలో కూడా కొన్ని గ్రంథాలు చదివాను ఇట్లాంటి జంతువులుండటం ఆ పుస్తకాలల్లో ఉంటుంది కాని అవన్నీ

కల్పితాలనుకొన్నాను గ్రీకుపురాణాలలో ఉన్న మినెటారు మొదలైన జంతువులకుకూడా ప్రాణంవుంటుంది ఆ గ్రీ వీరులు వాటిని చంపారు ప్రాణం ఉండి గాలి ఆడుతోంటే చంపుతాం హృదయ స్పందనాన్నిబట్టి నాడి కదలికనుబట్టీ ప్రాణా ఉండటాన్ని గుర్తిస్తాము ఇప్పుడతనిలో వ[illegible]ని కొకటి విరుద్ధంగా ఉన్నవి హృదయంగాని ాడిగాని కదలవు అత ు బ్రతికి ఉన్నాడు [illegible] తెరచి చూస్తా[illegible] [illegible]కేమీ పాలు పోనదం[illegible]

[illegible] ఒక [illegible] పాయంచేస్తే బాగుం [illegible] ఉహాగా[illegible]న్నది అతని[illegible] యీవిషయ మంతా [illegible] ఇది పరిశోధన విషయం నీకు ప్రాణా పాయము[illegible] నీవు ఒప్పుకోవలసింది ఒక గంట సేపట్లో ని[illegible] స్మృతి వస్తు ది" అని ఒప్పిస్తే?

పండితు కాని ఆయన ఒంటిమీద గాయం మన మందులతో నెమ్మదించదుగదా! మనం గాయం చేసిన వాళ్ళం మాత్రమ అవుతాము పైగా అది తలమీద నిమ్మదింపించిన వాళ్ళం కాకపోతామేమో!

జ శా ఒప్పుకోకపోతే యింకో ఉపాయం చెయ్య వచ్చు తుపాకులు చూపి నీవు ఒప్పుకోకపోతే వీటితో కాల్చి చంపేస్తాం అని చెప్పవచ్చు [illegible]తని యెటదునే ఈ తుపాకితో కాల్చి యే జంతువునో చంపేస్తే అతనికి భయంకూడా కలుగుతుంది అల్లా ఒప్పేకుంటాడను

కుంటాడు

"డా రెండూ ఉపాయాలుగానే ఉన్నవి పోపడిగి చూద్దాం"

అని నిశ్చయించుకొని యెవళ్ళదారిని వాళ్ళు వెళ్ళారు మర్నాడు తెల్లవారేం తరువాత హూహూని చూడటానికి వెళ్ళారు, ఆయన ప్రాణాయామంలో నున్నాడు ఇవ్వాళ ప్రొద్దునే మొదలుపెట్టాడేమొప్పా అని పండితులందరు ఆశ్చర్యపోయినారు ఆ రోజు ప్రొద్దు [illegible] ంకే వరకు ఆయన కళ్ళు తెరవలేక సమాధి పదంలో కూర్చుండి కూర్చుండి, శాస్త్రవేత్తలు డా[illegible] వెళ్ళిపోయినారు

మళ్ళి మర్నాడు ప్రొద్దున్నే వచ్చారు, ఆయన సమాధిలోనే ఉన్నాడు రాత్రిపూట ప[illegible]న్నాడా అని అక్కడఉన్న కాపలావాళ్ళను అడిగారు వాళ్లు అట్లాగే కూర్చున్నాడని చెప్పారు ఇట్లా పదిహేను రోజులు గడిచింది ఎవరో ఆయన వెనుకగా పోవడం తటస్థించింది ఆయన వీపుమీద పక్షి యీకలల్లే గబురుగా యేదో పెరిగివున్నది ప్రక్కనుంచి చూస్తే ఆయన చేతిక్రింద యిదివరకు ఉండే పుల్లు కనిపించడం లేదు ఈ పక్షి యీకలెక్కడివా అని అందరూ ఆశ్చర్యపోయినారు ఈ పదిహేనురోజులబట్టీ ఆయన దగ్గరకు ఎవళ్ళూ వెళ్ళడంలేదు రావడంలేదు ఆ కటకటాల్లోకే యెవ్వరూ వెళ్ళలేదు

పదహారవ రోజున ఆయన కళ్లు తెరిచి 'తత్ర భవంతః కుత్ర వర్తంతే' అని కేకవేశాడు ఆయన మాట్లాడుతున్నాడని తెలిసి అక్కడవున్న పోలీసువారు పోయి మేయరుతో చెప్పారు మేయరు పండితులను పిలిపించాడు పండితులు రాగానే హాహూ వాళ్లని తాను కప్పుకొనుటకు రెండు పెద్దశాలువలు కావాలని అడిగాడు వెంటనే సేలువలు వచ్చినవి మూడుగజాల వెడల్పు, పద్నాల్గుమూర పొడుగు కలిగిన మెత్తని సన్నని ఊలు దుప్పట్లు అంచులు కుట్టించి రెండు తెచ్చి ఆయనకిచ్చారు, ఆయన ఒకటి కప్పుకొన్నాడు ఆయన పండితులతో అన్నాడు, "నేను స్నానం చేయాలి నేను స్నానము చేసినంతసేపు యీ చుట్టుపట్ల యెవ్వరూ ఉండకూడదు లేకపోతే ఆ స్నానం చేసేచోట అడ్డం కట్టించాలి" అని ఈ మాటల కందరికీ ఆశ్చర్యం అయింది కాని మేయరు వినడంతోనే నిజమే ననుకొన్నాడు ఆయన 'నిజంగా యీ హాహూ నాగరకుడే, లేకపోతే స్నానాలగది కావాలంటాడా' అనుకున్నాడు వెంటనే యేదో తీసుకొచ్చి స్నానాల గదికి నాలుగువేపులా అడ్డాలు కట్టారు హాహూ లోపలకువెళ్ళి స్నానంచేసి బయటకు వచ్చి పండ్లు తెమ్మన్నాడు పండ్లు తెచ్చారు ఆరగించాడు జనం మళ్లీ ఆయన చుట్టూ మూగడం మొదలుపెట్టారు పండితుల ప్రసంగాలు ఆరంభమైనవి 'ఆయన తన

ఒంటిమీద నుంచి శాలువతీయడమే లేదు నాలుగైదు రోజులైంది ఆయన పగలు మాట్లాడతాడు గాని రాత్రులందు పడుకోడు కూర్చుండి ప్రాణాయామం చేస్తూవుంటాడు ఈ సంగతి అందరూ జాగ్రత్తగా గుర్తుపట్టారు ఫ్రెంచి జర్మనీ శాస్త్రజ్ఞులు ఆయన రాత్రిళ్ళు పడుకోక పోవడానికి రాత్రి ఆతనికి క్లోరో ఫారం యివ్వడానికి చేసిన ప్రయత్నమే కారణ మను కున్నారు

ఇట్లావుండగా ఒక వారంరోజులికి ఆయన వీపుమీద యేదో మెత్తగా ఉన్నట్లు కన్పించింది మొదట అది శాలువ ముడతలు పడ్డదనుకొన్నారు రోజురోజు కది యెత్తవుతున్నట్లుంది ఆయన కూర్చుండే చోటుకు క్రింద యేదో బంగారపు ఈకలు పడివినట్లు కన్పిం చడం మొదలు పెట్టింది

ఆయన యెవ్వరూ మేల్కొనక ముందే పోయి స్నానంచేసి వచ్చి సోఫాల్లో కూర్చుంటాడు ఆ కూర్చో వడం కూర్చోవడం ప్రొద్దు క్రుంకేవఱకూ అట్లాగె కూర్చుంటాడు అదివరకు పండ్లు తినేవాడు ఇప్పు డవీ మానేశాడు ప్రొద్దుక్రుంకడంతోటే కొంచెం కదలి పద్మాసనంవేసి ప్రాణాయామం మొదలు పెడతాడు

ఒక రోజున మధ్యాహ్నం ఇద్దరు శాస్త్రజ్ఞులూ యిద్దరు డాక్టర్లనీ, యిద్దరు పండితులనీ వెంటబెట్టుకొని ఆయన దగ్గరకు వెళ్లారు పోయి ఆయనకు కొంతదూ

రంలో కూర్చున్నారు ఆయన రెండో శాలువగూడా తీసుకొని వొడలంతా కప్పుకొన్నాడు. ఆయన మొగం తప్ప యింకేమీ కనిపించడంలేదు. శాస్త్రజ్ఞుల ఉద్దేశాలు సంస్కృతీకరించి పండితులాయనకు చెప్పారు

"అయ్యా వీరిది జర్మనీ దేశం. ఈయన భాషాశాస్త్రవేత్త" అని పండితులు మొదలుపెట్టగానే ఆయన "భాషాశాస్త్రం నామ కిం" అని ప్రశ్నించారు.

పండి భాష యెట్లా పుట్టిందో యే భాషలోంచి యే భాషలు పుట్టినవీ యీ విషయం తెలుసుకునేది భాషాశాస్త్రం.

హూహూ నవ్వి "సర్వేషాం భాషాణాం గీర్వాణ్యేవ ప్రభవస్థానం భవతేతు ఏషా విచారణా నామ కిం ప్రకారా అస్తి"

పండి మొట్టమొదట ఇండోయూరపియన్ భాష అని ఒకటి యున్నది. అందులోనుంచి ఇండో ఐరేనియన భాష పుట్టింది, దాని నుండి సంస్కృతం పుట్టింది. ఇది యీ శాస్త్ర పరిశోధన" అన్నాడు

హూహూ నవ్వి తరువాత కథ చెప్పు మన్నాడు

పండి ఈ రెండవ ఆయన ఫ్రెంచిదేశస్థుడు, పశుశాస్త్రవేత్త ఇద్దరూ ఆయా శాస్త్రముల యందు యెంతో సామర్థ్యము గడించిన వారు వారికి తమ విషయంలో ఒక సందేహం ఉన్నది అది తీర్చుకొనుటకు వచ్చారు

హాహూ క ఏష కధ్యతాం

పండి చిత్తము మీరు క్షమించవలయును తమ శరీరము మానవావయవములు కలది మీ శిరస్సు అశ్వముది అశ్వావయవములు పశువులు వానికి మానవుల కున్నంత జ్ఞానము కాని ఉచ్చారణ సౌలభ్యము కాని లేవ తమ శిరస్సు అశ్వశిరస్సు గనుక అంగాలో మాన వుని జ్ఞానమునకు తగినట్లుగా యేర్పడి నాద ంట యోగ్యత టస్థించును ని గుశాస్త్రజ్ఞి పంపేను మీ తాలువులు, దంతములు మొదలైన ముఖాంతర వయ వములు ... ముఖావయవములు గనుక — నోట వెంట మనుష్యోచ్చారణ వచ్చును ... జర్మని పండితునకు సందేహాము ఈ సౌదేవ్య ... చేసికొనుటకు వారు మీకొక ఔషధమిచ్చి మీకు స్మృతి కూడా చేస్తారు ... మీ ... ను వారు కత్తులతో తెరచి పరీక్షిస్తారు ఇది యుదార్థ పరిజ్ఞానం కోసం గనుక మీరు దీని కొప్పుకోవలెను

హాహూ నేను ఒప్పుకోకపోతే యేం చేస్తారు?

జ శా మా బలంఉపయోగించి మీరు ఒప్పుకు నేటట్టు చేయవలసి వస్తుంది (హాహూ ఇతనేమిటి అంటాడని పండితుణ్ణి అడగగా పండితుడు దానిని సంస్కృతంలో చెప్పాక)

హాహూ ఒకటి విషయం చూడండి నాకు మీ మనస్సులలో ఉన్న చిలిపి ఊహాలు యోగా పుడతవా

అని ఉంది ఈ ఊహాలు పుట్టేందుకు మీ తలలలో ఉన్న మెదడులు ఎల్లాంటివో పరిశీలిద్దా మని ఉంది నన్నేం చేయమంటూరు ?

పండితుడీ వాక్యాలు తర్జుమా చేసి శాస్త్రజ్ఞులతో చెప్పాడు వాళ్లు ఒకళ్ళ మొగం వంక ఒకళ్లు చూచు కొన్నారు ఏమి సమాధానం చెప్పాలో తెలియ లేదు కొంచెము సేపు అటూ ఇటూ తకిరి, తారి వాళ్ళ దారిని వాళ్ళు వెళ్లారు అప్పుడు పండితుడిట్లా అన్నాడు మా దేశాలలో విషయము తెలుసుకొందామన్న జిజ్ఞాస యెక్కువ మా దేశస్థులు ఇతర ఖండాలకు పోయి అక్కడ ఉన్న వింతలూ విశేషాలను గురించే వ్రాస్తా రు ...

హా - గా ఎందుకాపని చెయ్యడం ? సృష్టి విభిన్న మైనదని మీకు తెలియదా ? సృష్టిలో అనేకరకాలైన జంతువులు ఉంటవని మీకు తెలియదా ? అనేకరకాల జంతువులు ఉంటే వాటి అలవాట్లు వేఱు అనేక జాతుల మనుష్యులుఉంటే వాళ్ళ ఆచారాలు వేఱు అయిఉంట వని తెలిసికొనడం చాలా తేలికైన విషయం మొట్ట మొదట కొన్ని క్రొత్త మృగాలనూ క్రొత్త జాతులను చూస్తే అది ఆశ్చర్యంగా ఉండవచ్చు అది అజ్ఞానం యొక్క లక్షణం శాస్త్రపరిజ్ఞానం కలిగిన తరువాత బుద్ధి పరిపక్వమైతే ఆశ్చర్యకరమైన విషయం యేమీ ఉండనక్కర లేదు పైగా మనం ఒకవిషయం చూసి

తెలుసుకొంటే దానిని ఎ ని నేకి విషయాల ఊహించ
వచ్చు దేనిని మనం ఊహిస్తాన్నా దాని తరువాత
ప్రత్యక్షంగా చూచినా ఆశ్చర్యంగా
మాత్రంకోసం పరిశోధ నీ, చూపి చూ కాని
రెండుకు పైగా మాను ఆలోచించి
గాఉంచి విషయము యాధా తెను
తేరల్లేవుంది శాగీరికంగా ంచి ని
నేర్చుకుంటారు ఏ గ్రమస్థు నై ని
విషయం తెలుస్తుంది కదా! పండితులకి
అర్థంకాలేగా ఆ పండితులు యి వా చ్చి
ఇవతల అందరితో చెప్పారు కాని ఎవ
యాలు పత్రికలనిండా యెక్కినై ఈ
వాక్యాలు చదివిన తరువాత యూరపులోగల పెద్ద శాస్త్ర
వేత్తలందరూ యీ గుర్రపు మనిషియొక్క మేధావిశే
షాన్ని గురించి ఆలోచించడం మొదలుపెట్టారు చాల
మంది తద్దర్శనార్థమై లండనుకు బయలుదేరారు పండితు
లకూ శాస్త్రజ్ఞులకూ హాహా తో వాదించటానికి ఏమీ
తోచలేదు వీరందరూ ఏమిచెప్పినా ఆయిన చిన్న
మాటతో వీళ్ళ వాదాలన్నీ పరాభూతాలు చేస్తున్నాడు
లండనులో అతను మృగ మన్నవింత పోయి అతను
వాదనశీలి అన్న వింత పుట్టింది

౮

ఒక రోజున భాషా పశు శాస్త్రవేత్తలు కూర్చుని ఆలోచించడం మొదలుపెట్టారు

పశు శాస్త్రి ఈ మృగంమనకు సాధ్వీనమయ్యేటట్లు లేదు దీనినేమి చేద్దాం

భాషాశాస్త్రి మనం మొదట ఆలోచించిన ఉపాయమే బాగావుంది అతని యెదుట ఒక పెద్ద దున్నపోతునో ఎద్దునో తుపాకితో కాల్చి చంపి చూపి అతనిని భయపెట్టి మనం వశపర్చుకోవలె

పశుశాస్త్రి ఈ సంగతి లార్డ్ మేయరుతో చెప్పి డాక్టర్లను తీసుకొని పోయి ప్రయత్నం చేద్దాం

అని [illegible] దగ్గరకూ పోయి యీ సంగతి మేయరుతో చెప్పారు మేయ రిట్లా అన్నాడు "తుపాకితో కాలిస్తే ప్రాణులు చచ్చిపోతవని అతనికి మేమిదివరకే తెలియజేశాము అతడువచ్చిన కొత్తలో ఒక రోజున అతను ఒకసైనికుని చేతిలోంచి తుపాకి లాక్కున్నాడు మేము రివాల్వరుతో ఒక కుక్కను చంపి ఆయనికిచూపి మళ్ళీ ఆ తుపాకి తీసుకొన్నాం

పశు అయితే ఆయనకు భయ మిదివరకే కలిగిందన్న మాట సరే, ఇంక యీ ప్రయత్నం చేద్దాం

అని డాక్టర్లు, సిబ్బంది, శాస్త్రజ్ఞులు అందరూ కలిసి ఆయున దగ్గరకు వెళ్లారు ఆయనతో యీ సంగతంతా

చెప్పించారు "మీరు ఒప్పుకోకపోతే మర్యాద దక్కదు యదార్థవిషయ పరిజ్ఞానం కోసం మాలో ప్రాణాలంటే లెక్క లేదు క్లోరోఫారం అనే యీ మందు యెక్కువగా యిస్తే మనిషి చస్తాడా, చావడా అనే విషయం తేల్చు కొనేందుకు ఒక ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు తాను ఈ మందు పీల్చి చచ్చిపోయినాడు ఇట్లా యెంతమందో గొప్ప శాస్త్రజ్ఞులు మా దేశాల్లో జ్ఞానం కోసం ఆహుతి అయినారు కనుక మీరు దీని కొప్పుకోవాలి

హాహూ అయినా మీ మానవ జాతికి ఏమి గొప్ప లాభం వచ్చింది ? పండితులు నాతో చెప్పే విషయా లను బట్టి చూస్తే మీ దేశాలలో అజ్ఞానమే యెక్కు వగా ఉన్నట్లుందే ! కొన్ని కొన్ని వ్యాధులకు బాధా లేవట కలరాలు మశూచికాలు వచ్చి జనం చచ్చి పోతూంటారట వంద యేండ్లు గూడా సరిగా బ్రతక రట, తపస్సు యెవ్వరూ చెయ్యరట జ్ఞానం తపస్సు వల్ల వస్తుంది కాని జంతు శరీరాలను కోసిచూస్తే రాదు

పశుశాస్త్రి మేం మీకో వాదించేందుకు రాలేదు మీరు మేము చెప్పిన ప్రకారం వినకపోతే యీ తుపా కులతో మిమ్మల్ని బాధించి మీకు స్మృతిపోయిన తరువాత మా విషయ పరిశోధన చేసుకోవలసి వుంటుంది కనుక ఆలోచించవలసింది

హాహూ మీదేశంలో ప్రతివ్యక్తికీ స్వాతంత్ర్యం ఉందిటకదా, మొన్న ఒక పండితుడు చెప్పాడు ఆ

స్వాతంత్ర్యం మీ దేశం[illegible] పుట్టినవాళ్ళకేనా? ఇతర
దేశాలనుంచి కఱ్ఱడికి వస్తే వాడికా వ్యక్తిస్వాతం
త్ర్యా[illegible]ంగా? నేనో వ్యక్తిని నా స్వాతంత్ర్యం
నాకు ఉన్నది నా శరీరంమీద మీరు చేస్తామన్న
పరీక్షకు [illegible]ను ఒప్పుకోను మఱి నా స్వాతంత్ర్యం
యేమి కావాలె?

లండను తలలు వాల్చారు పశుశాస్త్రవేత్త
[illegible] అన్నా "స్వాతంత్ర్యమనేది మానవులకేగాని
మృగాలకు[illegible] నీవు మృగమవుగాన ఆ స్వాతంత్ర్యం
[illegible] పట్టదు"

[illegible] పశువులమే తిర్యక్కులకూ మను
[illegible]లో భేదం ఉంది మనుష్యులకున్నంత
[illegible] వాటభేదం జ్ఞానంచేతనే నిర్ణ
[illegible] నాకు [illegible]గాడా మీకున్నంత జ్ఞానం
[illegible] నన్ను మీరు మీకు మల్లెనే చూడాలి
[illegible]ని ఒక్క[illegible]మేకాదు, ఈ విషయాన్ని
నిర్ణయించేది ఆకారము కూడాను

[illegible] అయితే మీకున్న ఆకారమే జ్ఞానముండ
[illegible]ఆకారమై, [illegible]కున్నది కాకపోవుటయెట్లు? నాకీ
ఆకారమున్నది నాకీ జ్ఞానమున్నది పూర్వము నీకు
గల అనుభవం ప్రకారం యీ రెంటియందు పొందిక
[illegible] నాయందు ఆ పొందిక కనబడుతోంది
[illegible] నేనే పశువు నగుటయేమి? సర్వ

జంతులోకము పశుమయమే

పశుమే మిచ్చుట బలాఢ్యకులము నీవు మా దేశానికి వచ్చావు కాబట్టి మా యిష్టంవచ్చినట్లు నడవాలి

హాహూ నేను ఎట్లావచ్చాను? ఎక్కడనుంచి వచ్చాను? ఈ విషయం మీరు చెప్పగలిగితే నేను మీకు స్వాధీనమై పోతాను

ఇంక వాదోపవాదాలు ప్రబలినకొద్దీ లాభంలేదని వాళ్ళల్లో వాళ్ళు సైగలు చేసుకొని బయటికి వచ్చారు తాళ్ళు వేశారు చేతులమీద కాళ్ళమీద తుపాకులతో పేల్చమని సైనికుల కాజ్ఞ ఇచ్చారు ఒక సైనికుడు కాల్చాడు ఆ గుండు హాహూ యెడమచేతి దండ దగ్గరవున్న కండలోంచి దూరిపోయింది [illegible] కొన్ని సేలువమీద చిల్లిపడ్డది హాహూ అట్లాగే కూర్చున్నాడు ఆయన బాధ కూడా సహించక మళ్ళీ యింకొకసారి పేల్చారు ఇది కుడిచేతిమీద తగిలింది ఇట్లా పదిబారుళ్లు పెల్చినా దెబ్బతగిలిన చోట్లల్లా సేలువమీద బొత్తలు పడుతున్నాయి గుండ్లు ఆయన శరీరంలోంచి వెనుకకు దూసుకు వెళుతున్నవి ఆయన యేమీ కదలలేదు కాని కొంచెము బాధ పడుతున్నట్లు నటించాడు సైనికులు కాల్చడం ఆపారు ఆయన వెంటనే కదలి పద్మాసనము వేసి ప్రాణాయామం ప్రారంభించాడు అయిదునిమిషాలాగి మళ్ళీ తుపాకులు పేల్చారు ఈ సారి గుండు ఉదరాన బొడ్డుకి తగ

లటం క్రింద పడటం సాగింది క్రిందపడ్డ కోటాలు పగిలి మళ్ళా మండటం ప్రారంభించినవి ఆ మంట మధ్యనే ఆయన కూర్చున్నాడు ఇల్లా ఇరవై గుళ్ళు పేల్చిన తరువాత ఆయన యేమైనాడో చూద్దా మని మళ్ళీ లోపలికి వెళ్ళారు చుట్టూ వున్న కోటా లలోనప్పు ఆర్పేశారు ఆయనవంక చూశారు ఆయన బిగాదవున్న శాలువ తగులబడి పోయింది కాని ఆయన వీపుమీద నుంచి పొడుగుగా పెద్ద యీకలు వ్రేలాడు తున్నవి ఆ యీకలు బంగారు వన్నెగా ఉన్నవి ఆయన కళ్ళు తెరచి చూశాడు కోపంగా చూశాడు లోపలవున్న మనుష్యులందరూ చెల్లాచెదరై పారిపోయి నారు ఆయన మళ్ళీ కొంతసేపు కనులు మూసుక కూర్చుని మళ్లీ కళ్ళు తెరిచాడు భయపడి దూరంగా పోయిన జనం మళ్ళీ దగ్గరకు వచ్చారు ఇందాక తాకంవెయ్యకుండా పారిపోయిన సైనికుడు మళ్ళీవచ్చి తాళం వేశాడు హాహూ తన బట్టలు తగులబడిపోవ డంచేత మళ్ళీ నాలుగు శాలువలు కావాలన్నాడు మేయరు తెప్పించబోగా శాస్త్రజ్ఞు లిద్దరూ వద్దన్నారు ఆయన మన పరిశీలనకు ఒప్పుకుంటే శాలువ లిద్దా మన్నారు మేయరూ పండితులూ 'అది తప్పు అట్లా అనరాదు' అని శాలువలు తెప్పించి యిచ్చారు ఒక డాక్టరు అన్నాడు గదా "ఆయనే కొన్నాళ్లకు ఒప్పుకో వచ్చు మనం కొన్నాళ్ళు ఆగుదా"మని

ఇక్కడ ఇల్లా ఉండగా సైనికులలో పెద్ద గందర గోళం పుట్టింది 'మనం మొదట తుపాకులు వేస్తే ఆయ నకు తగిలినవి దానికాయన యెక్కువ బాధపడలేదు తరువాత పాతిక తోటాలుతగిలి క్రిందపడిపోయినా ఇవ్వాళ మన మదృష్టవంతులము గనుక ఆయన మనను చంపడానికి రాలేదు వస్తే మనమందరం రొట్టెలల్లేవిరిగి పోయేవాళ్ళమే" అనుకున్నారు అప్పటినుంచీ ఆయన దగ్గరకు వెళ్ళడమంటే సైనికులకు మిక్కిలి భయము వేయడం మొదలుపెట్టింది అందులో కొందరన్నారు ఆయన మనలను యేమీ చెయ్యదలచేసినట్లైతే ఇదివరకే చేసేవాడు కనుక భయములేదు కొందరు న్నారు భయమో భయముకాదో, రాజసేవకులం కనుక వెళ్ళితీరాలి మళ్ళీ వెళ్ళారు తుపాకుల వల లాభము లేదుగదా, ఆయనదగ్గరకు వెళుతూ తుపాకు లెందుకన్నారు కొందరు లాభం లేకపోయినా తుపా కులు పుచ్చుకునే వెళ్ళారు మళ్ళీ కాపలాలు కాస్తు న్నారు

వారం పదిరోజులైన తరువాత అతని యెడల చేసిన యీ ద్రోహం చల్లారింది మళ్ళీ పండితులువస్తున్నారు పోతున్నారు ఒకరోజున శాస్త్రజ్ఞులిద్దరూ ఆయన దగ్గ రకు వెళ్ళారు ఆయన వారివంకచూచి గుర్తుపట్టి నవ్వాడు వాళ్ళ యిద్దరి ప్రాణాలు పైకి పైనలేచిపో యినై హాహహూ పండితులనుజూచి అన్నాడుగదా

"ఇట్లా చూడండి! ఈ ఇద్దరూ నన్నుచూచి మృగాన్ని అనుకొన్నారు నేను బంగారు మనుష్యుణ్ణి కాను, మృగాన్నీ కాదు, పక్షినిగూడను" అని లేచి నిలుచుండి శాలువను తీసివేసి యిదివరకు యీకెలుగా వున్న తన వెనుక భాగమంతా విప్పి పెద్ద రెండు రెక్కలు ప్రదర్శించాడు అవి అటూ ఇటూ విదలించాడు విదలిస్తే ఆ ఎగిరించిన గాలికి చుట్టు పట్టున్న జనం ప్రళయ మారుతానికిమూలి క్రింద పడ్డట్లు పడ్డారు ఆ రెక్కలు తగిలి రెండు రెప్పలా వృక్ష యిరుప కటకటాలు విరిగి పడగా వి ఆ చుట్టుపు ప్రదేశమంతా బంగారు కాంతులు వ్యాపించినై చుట్టునున్న వంద రెండు వందల మంది కన్నులూ మిఱుమిట్లుగొన్నవి ప్రతివాళ్ళూ భయపడి వెనక్కు వెనక్కి తగ్గారు ఆయన రెండు మూడడుగు లటూ యిటూ వేశాడు వేస్తే క్రింద రాళ్ళు పరచిన నేల బలిష్ఠమైన గుఱ్ఱం డెక్కలతో కొట్టినట్లు ఖంగు ఖంగుమని మ్రోగింది. ఆయన శరీరమంతా బంగారువల్లే ధగధగలాడి పోయింది ఆయన యెగిరిపోతాడా అనిపించింది ఆయన రెక్కలుచాచి నిలబడితే యెనిమిదడుగుల యెత్తువాడూ తాడిచెట్టంత యెత్తువాడల్లే కనిపించాడు ఆయన రెక్కలుచాస్తే ఒక పెద్ద పర్వతానికి రెక్కలువచ్చినట్లున్నది జనం ఆదృశ్యాన్ని చూడలేక కళ్ళుమూసుకొన్నవాళ్ళు కొందరు, నేలమీద కొరగిల పడ్డవాళ్లు కొందరు, వణికిపోయినవాళ్ళు కొం

దరు, మూర్ఛ పడ్డవాళ్లు కొందరూ అయినారు

ఆయన అంతటితో మళ్ళీ తనరెక్కలు ముడుచుకొని సేలువ కప్పుకొని కూర్చున్నాడు, చుట్టూవున్న జనమంతా భయపడ్డారని తెలిసికొని భయంలేదన్నట్టు చేతితో సంజ్ఞచేస్తూ అందర్నీ దగ్గరకు రమ్మన్నాడు విరిగిపోయిన యినుప కటకటాలు తీసి అవతలపెట్టాడు ఇప్పుడాయన నెరాబాస్థలంలో కూర్చున్నాడు చాలా మంది దగ్గరకు వచ్చారు మళ్ళీ పండితులు ప్రసంగం ఆరంభించారు ఆయన శాస్త్రజ్ఞులవంక చూచి యిట్లా అన్నాడు "భూమిమీద మనుష్యులు, మృగాలు' పక్షులు, వాటి లక్షణాలు వేఱు వేఱుగా వుంటవి ఈ భూమికాని ఇంకోచోట ఇవన్నీ కలిసియే ఉండవచ్చు మనం ఎలా సంకల్పిస్తే ఈ శరీరం అలా ఉంటుంది " ఆ మాట ఎవరికీ అర్థం కాలేదు ఎల్లా సంకల్పిస్తే అల్లా ఉండటమేమిటి అనుకొన్నారు అందులో యిద్దరు ముగ్గురు పండితులు మాక్స్‌ముల్లర్ పుస్తకాలు చదివారు వాళ్ళకీమాట కొంత అర్థమయింది అప్పటికి ప్రొద్దుగూకి యెవరిదారిని వారు పోయినారు ఇనుప కటకటాలు లేని వట్టి ఖాళీస్థలంలో హాహూ ఆ రాత్రి అంతా గడిపాడు

౬

ఆ రోగుజ్జుపు మనిషికి ఱెక్కలున్నవనీ, అవి కొత్తగా మొలిచినవనీ, అవిచాలా బలిష్ఠమైనవనీ, అవితగిలి

యినుపకటకటాలు విరిగిపోయినవని మళ్ళీ పత్రికల్లో పడ్డది తుపాకీ దెబ్బలే తగల్లేదని యిదివరకు పత్రికలలో పడితే ఆశ్చర్యపోయిన అమెరికా, యూరపు, ఆస్ట్రేలియా కెనడా ఆఫ్రికాలు అన్నీ పోగులుపడి లండను చేరినై ప్రయాణంచెయ్యడానికి డబ్బున్నవాడల్లా తన పడవ లండను పట్టించా ౹

మేయరూ, ఊళ్ళోఉన్న పార్లమెంటు మెంబర్లూ పెద్ద ఉద్యోగస్తులూ సమావేశమై ఈ హాఁహూ విషయం విచారించారు ఆయన యెవళ్ళకీ అపకారం చేసేవాడు కాదుగనుక ఆయన్ని ఖైదులో పెట్టడం బాగాలేదన్నారు ఆయన్ని ఏ పెద్దలార్డు అయినా తన యింటికి అతిథిగా తీసుకువెళ్ళి ఉంచుకుంటే బాగుంటుందన్నీ, లేకపోతే రాజ్యానికే అతిథిగా తీసికొని పార్లమెంటు భవనంలో ఉంచి ఆయనకు కావలసిన వెసులుబాటులన్నీ చెయ్యడం న్యాయంగా ఉంటుందనీ తీర్మానించారు ఆ మరునాడు ప్రొద్దున్నే అధికార్లూ అందరూ ఆయన దగ్గరకు వెళ్ళారు తమ ఉద్దేశం ఆయనకి చదివి వినిపించారు ఆ వినిపించింది యిట్లా ఉన్నది "ఓ మృగమూ పక్షీగాని మనిషీ - నీవు చాల మంచివాడవు నీకు మనుష్యులకున్నంత జ్ఞానమూ ఉన్నది నీవు క్రూరుడవుకాదు ఇదివరకు నీ విషయం మాకు తెలియదు గనుక ఖైదులో పెట్టాం నీ వెవరికీ అపకారం చేసేవాడవు కాదని మాకు నమ్మకం కుదిరింది నిన్ను ఖైదు లోంచి తొలగించి

మా రాజ్యాని కతిథిగా తీసుకొంటున్నాము నీకు కావలసిన అన్ని వెసులుబాటులు మా రాజ్యం తరఫున మా రాజ్యం డబ్బుతో చేస్తాము మా రాజ్యము నీకు రక్షణ యిచ్చిందిగాన నిన్నింక ఎవళ్ళూ ఏమీ చెయ్యలేరు ”

ఈ మాటలు సంస్కృతములో పండితులు చెప్పగా హాహూ విని పెద్దనవ్వు నవ్వి ఒక్క అరుపు అరిచాడు “అహో అల్పతా మనుష్యాణాం” అని పండితులందరూ దీనిని విన్నారు యీ మాటలు పండితులకు మాత్రమే తెలిసినవి తక్కినవాళ్ళకు తెలియలేదు

అక్కడనుండి హాహూని ఒక పెద్ద లార్డు యింటికి తీసుకుపోయారు అక్కడాయనకు రాజభోగాలుగా ఉంది

ఇంక జనంలో వివాదాలు పడ్డవి “ఆయనకు రెక్కలు ఎందుకు? వాటితో ఎగురుతాడా? ఎగిరి యెక్కడికి పోతాడు యీయన్ని ఖైదీగా ఉంచకుండా వదలి పెట్టడం బాగాలేదు ఏ రాత్రివేళ యెగిరిపోతాడో! పగలెగరిపోతే విమానాలతో వెంబడించనైనా వెంబడించవచ్చు ఖైదు వదలిపెట్టడం బాగాలేదు” అనీ, “ఆయనకు ఖైదేమిటి? రెక్కలతో కొడితే యినుపకటకటాలు విరిగినై తుపాకులతో కాలిస్తే లెక్కలేకపోయింది ఆయనకు యిష్టమై ఖుక్కడ ఉన్నాడు గాని లేకపోతే ఆయన్ని యెవళ్లాపగలరు” అనీ “ఈ రెక్కలు, గుర్రపుతలా రెండున్నా ఏదో చమత్కారంజేసి అంటించుకున్నవే గాని నిజానివి కావు రెక్కలు నిజానివే అయితే

మొదట ఎందుకు లేవు? ఇప్పుడెట్లా వచ్చినవి?" అనీ నానావిధాలుగా చెప్పుకోడం మొదలెట్ట రు

శ్రాత్తలార్డు యింటికి పోయినప్పటి నుంచీ హాహూ తనకొక పెద్ద గది కావాలని, అందులో తాను కూర్చోవాలని, ఒక నెలనాళ్లు తన్నెవరూ పలుకరించగూడదనీ చెప్పాడు ఆ లార్డు యీ విషయం అధికారులందరికీ తెలియజేశాం. వాళ్లు దీర్ఘాలోచన చేసి యిదివరకు పది హేను రోజులు ముక్కుమూసుకు కూర్చున్నట్లే కూర్చుంటాడని ఒప్పుకొన్నారు ఆలార్డు వేరేఒక పెద్ద గదిలో ఆయన కూర్చొనేందుకు వీల్లేర్పరిచాడు ఆయన గదిలోకి వెళ్ళాడు

నెలనాళ్లైనది ముఫ్ఫై ఒకటవ రోజున ఆలార్డు ఆ గది తలుపు తట్టాడు ఆయన వచ్చి తలుపు తీశాడు తీస్తే గదిలో ఆ లార్డుకి యెవరూ కనిపించలేదు లార్డు భయపడి కేకలు వేశాడు హాహూ వెంటనే గ్రహించి 'నే నీ తెరవెనుక ఉన్నా' నంటూ వచ్చాడు లార్డుకి అక్కడ తెర ఉన్నట్టుకనిపించింది మళ్లీ యథాస్థితి పండితులూ, జనమూ, రావడమూ, పోవడమూ

ఒకరోజురాత్రి ఆర్చిబిషప్పూ, పదిమంది బిషప్పులూ వచ్చారు ఆయన మతాన్ని గురించి ప్రశ్నించారు

బిషప్పు మీ మతమేమిటి?

హాహూ నాకు మత మేమీ లేదు మతమేమిటి?

బిషప్పు అట్లా అనగూడదు దేవుడు వున్నాడు గదా

ఆ దేవుని కుమారుడు క్రీస్తు మన మాయన్ని నమ్మితేనే గాని ముక్తిలేదు

హాహూ వాళ్ళవంక చిత్రంగా చూశాడు, కనులు మూసుకొన్నాడు ధ్యానించాడు తరువాత బిషప్పు లందరూ ఒక వంద ప్రశ్నలు వేశారు ఆయన సమాధానము చెప్పలేదు కొంతసేపటికి హాహూ అన్నాడు "సామాన్యులకు మతము లేదు మహర్షులకే మతము ఉంటుంది ఒకానొక మహర్షి చెప్పిన మతమునందు ఒకనికి విశ్వాసం ఉంటుంది అల్పుని విశ్వాసం అల్పమైంది అధికుని విశ్వాసం అధికమైంది ఏ లోకంలో అయినా, తక్కువ శక్తిగల యీలోకంలో గాని, ఎక్కువ శక్తులుగల యితరలోకాల్లోగాని ప్రాణులందరు వాంఛా దూషితులు వాంఛాతీతుడై బ్రహ్మపదాన్ని ఎవడు సేవిస్తాడో వాడికి అల్పమైన యిట్లాంటి వాటికో అవసరం లేదు మతమంటే యేమిటో ఏమి తెలుస్తుంది, మొట్టమొదట లోకముయొక్క నశ్వరత్వం తెలిస్తే చాలు' అన్నాడు తరువాత యేమి చెప్పవలెనో యెవరికీ తెలియలేదు ఎవరిదారిని వారు వెళ్ళిపోయినారు

ఒకరోజున సాయంతనం లార్డు ఆయన్ని వెంటదీసుకొని షికారు బయలుదేరాడు పెద్ద మోటారుకారులో హాహూ కూర్చున్నాడు పండితులు పదిమందీ చుట్టూ కూర్చున్నారు అప్పటికి ప్రొద్దింకా ఉంది మోటారు యెంత పవరు పెట్టినా చాల కష్టంమీద పోజొచ్చింది

ఆ సంచారంలో థేమ్సునది ఒడ్డుకు వెళ్లారు అక్కడ హాహూ ఓడలు స్టీమర్లు చూచాడు ఆ మహానగరాన్ని చూచాడు పెద్దపెద్ద వీధులు చూచాడు వీధులమధ్య స్థాపించిన ప్రతిమలు చూచాడు బహిరంగమైన సర్వ మైన నాగరికతా చూచాడు ఆయనకు, ఓడలు దాక మోటారు పోగా థేమ్సునది కనిపించింది కనుపించుట తోనే ఆయన మోటారాపమని క్రిందకు దిగాడు పండి తులనుజూచి "యిక్కడ నది ఉన్నదిగదా, నాతో లేదని చెప్పారేమి?" అన్నాడు ఆ పండితులు తమ కా విష యం తెలియ దన్నారు జనము గుంపులు గుంపులు పడి ఆయనను చూడ్డంటం మొదలు పెట్టారు మళ్ళీ ప్రొద్దు గ్రుంకువరకు లార్డు యింటికి వెళ్ళాడు

మఱునాడు ప్రొద్దుననే లార్డు లేచి హాహూను చూడ బోయినాడు హాహూ తన గదిలో లేడు ఇంతలో గవర్నమెంటు భవనమునుండి లార్డుగారింటికి టెలిఫోను వచ్చింది హాహూ థేమ్సులో స్నానంచేస్తున్నాడని అప్పటికి లండను సరిగా మేల్కొలేదు అరగంటలో నిద్రపోతూన్న జనమందరూ లేచి థేమ్సు ఒడ్డుకు వెళ్లారు మోటార్లు క్రిక్కిరిసి పోయినై జనం ఓడలమీద, ఓడల స్తంభాలమీద యెక్కికూడా చూస్తున్నారు

హాహూ స్నానం చేస్తున్నాడు ఆయన ఒకసారి మునిగి లేచి ఆకలల్లార్చేటప్పటికి తుపానువేళ సము ద్రములోవలె నదీతరంగాలు లేచి ఒడ్డున దభేలున కొట్టు

కొంటున్నవి లంగరు లేచిఉన్న పెద్దపెద్ద స్టీమర్లుకూడా ఒరుగుతున్నవి చిన్న చిన్న పడవలు తల్లక్రిందులై పోయినై ఆయన నీటిలో కుప్పించి నడుముదాకా లేస్తాడు లేచి రెక్కలు విదిలిస్తాడు ఒక వరకపు కొండబడ్డుకి భయంకరమైన సముద్రతరంగాలు కొట్టు కుంటే నీళ్ళు గగ్గోలుపడి చిందినట్లు అతని రెక్కల వెంటనే థేమ్సునదీ తరంగజలాలు ఒచి దూరంగా ఓడ లలో ఉన్న జనాన్ని వానజల్లు కొట్టినట్లు కొడుతోంది ఆయన ఒక పెద్ద తిమింగలమల్లే నదిమధ్యగా రివ్వున పోతే పెద్దఓడ సముద్రంలో పోతోంటే దాని వెనుక నీరుచీలి పెద్దగుంట యేర్పడ్డట్లుగా అతని వెంటకూడా అలాంటి ఒక విభాగం వెళుతోంది తను చేతితో నీరు కొడతాడు పిడుగుపడ్డంత ధ్వని పుడుతుంది ఆ దెబ్బ వేగాన్ని నది తాళుకోలేదేమో అనిపిస్తోంది ఒక చిన్న చెరువులో యేనుగు చొరబడితే ఒడ్డులందు నీళ్లు చిందినట్లు థేమ్సు ఉబికిపోయింది గగ్గోలుపడిపోయింది ఆయన స్నానంచేయడం చుట్టుప్రక్కల ఉన్నవాళ్ళకు ఉపద్రవమైంది అతడు నదిలోంచి బయటకు వచ్చే టట్టు చేయడమెల్లాగో తెలియలేదు ఒక గంటసేపటికి ఆయనంతట ఆయనే బయటికి వచ్చాడు అది లండను కావడంచేత మంచు కురుస్తూనేఉంది ఆయన బయలుదేరి తానున్న లార్డు యింటికి వెళుతున్నాడు ఆయన వెంటనే లార్డు, పండితులు, అందరూ వెళ్లారు ఆయన యింటికి

వెళ్ళి మళ్ళీ ప్రాణాయామంలో కూర్చున్నాడు రాత్రి పన్నెండైంది, లేవడు

తెల్లవారుకడ ఆయనే వెళ్ళి లార్డును లేపాడు పండితులు ప్రక్కనే ఉన్నారు ఆయన యిట్లా అన్నాడు "మీ నది చిన్నది అందు మూలంగా ప్రొద్దున నేను స్నానంచేస్తూంటే కొన్ని పడవలు గూడా మునిగిపోయినై నది గగ్గోలైంది మీకది అపాయకరమైందని నాకు తరువాత తెలిసింది నేనింక మీ నదిలో స్నానం చెయ్యను లెండి" అన్నాడు పండితులు "మేమదే తమతో చెబుదామను కొన్నాము" అన్నారు

తెల్లవారింది ఇప్పటికే హాహూ వచ్చి పదినెలలు కావస్తోంది ప్రపంచకం మొత్తంమీద హాహూకథ వినని వాళ్లు లేరు హిందూదేశంలోకూడా యీ సంగతి తెలిసింది వాళ్లల్లో సంప్రదాయజ్ఞులు "అతడెవ్వడో గంధర్వుడు ఏ శాపవశానవో అక్కడ అట్లా పడి ఉంటాడన్నారు తక్కిన వాళ్ళు గంధర్వుడు కాదు, యక్షుడు, పిశాచం, ఏదో అదొక విపరీత సృష్టి" అన్నారు కొందరు మరీ తెలివితేటలు కలవాళ్లు "ఇదంతా Stunt" అన్నారు మరి కొంచం తెలివితక్కువ వాళ్ళు "అట్లా ఎందుకుండ గూడదూ? King Kong లేడా అన్నారు హిందూదేశాన్నుంచీ, చైనాచుంచీ, జపాన్నుంచీ జనము హాహూని చూడ్డానికి వెళ్ళారు ఏ మతంవాళ్లు పడితే ఆ మతం వాళ్ళు తమ పురాణాలలో

వుండేయే దేవతకో ఒక దేవతకీ హాహూకీ ముడిపెట్టుకొన్నారు డబ్బుకలవాళ్లు ఖర్చుపెట్టగలవాళ్లు వచ్చి చూచి పోతున్నారు

౧౦

పండితులూ హాహూకూర్చుని ప్రసంగించడాలెక్క పైచె

పండి మీరు మా దేశంవచ్చి పదకొండు నెలలు దాటింది మీ సంగతి మాకేమీ తెలియదు మీ దేశాన్ని గురించి మిమ్ముల్ని గురించి మాకేమీ తెలియదు మీ రెప్పుడూ మా దేశంలోనే వుంటారా? ఇంకా యితరదేశాలు చూడవలెనని మీకేమైనా వాంఛ ఉన్నదా?

హాహూ నా సంగతి మీకిప్పుడిప్పుడే తెలియదు కొద్దిరోజుల్లో మీకదొక విధంగా తెలియజేస్తాను ఇతర దేశాలు ఏవీ నేను చూడక్కర లేదు నేనిక్కడ యింకా యెన్నాళ్లుంటానో నేను చెప్పలేను

పండి వెళితే మీరెక్కడికి వెళతారు

హాహూ ఆ సంగతియే మీకు తరువాత తెలియ చేస్తానన్నది

పండి మీకు మనుష్యజ్ఞానంకన్న యెక్కువజ్ఞానం ఉంది మీకు తెలిసిన ఇతరవిషయాలు మాకుచెప్పాలి మనుష్యుడు చనిపోయిన తరువాత యేమవుతాడు?

హాహూ అది మీ మతగురువులను కనుక్కోండి

పండి మా మతగురువు లిదివరకే ఒక విధంగా

చెప్పారు అదే నిజమా ?

హాహూ ఎవళ్ళ మతగురువులు చెప్పింది ఆ మతం లోవాళ్ళకి సంబంధించినంత మట్టుకు నిజం ఎందుకంటే ఆ జ్ఞానం వాళ్ళ సంస్కారానికి అనుగుణంగా ఉంటుంది గనుక వాళ్ల స్వభావంచేత దానిని విశ్వసించ గలిగినంత శక్తిమాత్రమే వాళ్లకి ఉంటుందిగనుక చిన్న చేప చిన్న చెరువులో ఉంటుంది పెద్దచేప పెద్దచెరువులో ఉంటుంది తిమింగలం సముద్రములో ఉంటుంది చిన్న చెరువులో మంచినీళ్లలో ఉండే చేపను సముద్రంలో వేస్తే చస్తుంది మన శరీరాలు మన సంస్కారానికి అనుగుణంగా వుంటవి మన మనశ్శక్తి, మనం ఉన్న దేశాన్నీ మనశరీరాన్నీ, మన పూర్వుల ఆచరణాన్నీ పట్టి ఉంటుంది ఇది యొక గాఢ మైనబంధం

పండి మాకు ఈ సంగతులన్నీ తెలుసు ఈ విషయాలమీద మాలో పెద్ద పెద్ద శాస్త్రిలు వ్రాశారు

హాహూ మరి యింక నేను చెప్పవలసిన దేమిటి?

పండి పరలోకాన్ని గురించే

హాహూ మరి దాన్ని గురించి మీలో శాస్త్రాలు లేవా?

పండి ఉన్నవి వాటిని గురించి యిదమిత్థ మని గట్టినమ్మకం లేదు

హాహూ నేను చెప్పేది అదే ఆ నమ్మకం వ్యక్తిని బట్టి భేదిస్తుంది వర్ణాన్ని బట్టి భేదిస్తుంది జాతినిబట్టి భేదిస్తుంది తనకు దేనియందు విశ్వాసమున్నదో, అది కాని

దాన్ని గురించి చెబితే, దానిలో విశ్వాసం ఉండదు పైగా ఒక పెద్ద పర్వతం మీద నివసించే వాడికొ సముద్రం ఉన్నదని చెబుతావు వాడు విశ్వసిస్తాడు ప్రయోజన మేమున్నది? వెళ్లి చూస్తాడు అనుభవంలో కొంచెం భేదము దాని మీద ప్రయాణము చేస్తాడు మరికొంత భేదము వకడు దానిలో మునిగి రత్నాలు తీస్తాడు అది వేరే అనుభవం ప్రయోజనమేముంది అప్పటికైనా సముద్రం వాడికి సంపూర్ణంగా తెలిసిందా? ఏది మనకు గాఢమైన అనుభంలోకివస్తే దానియందే మనకు చరితార్థత తక్కిన వ్యర్థోపన్యాసాలతో యేమీ పనిలేదు అందుకనే తెలిసికోవలసిన విషయాలెక్కువ పోగుచేస్తాననడంకన్న ఒక్క విషయం అనుభవపూర్వకంగా తెలుసుకొంటే కృతార్థత యెక్కువుంది

ఆయన యిచ్చిన ఉపన్యాసం మర్నాడు యూరపులో అన్ని పత్రికలలోను పడ్డది పదిపదకొండు నెలలు గడచినతరవాత హాహూ ప్రశ్నాన్ని గురించినవింత చాలా తగ్గింది అదికూడా ఒక పరిచితమైన విషయంగానే పరిగణింప బడుతోంది అతని యీ ఉపన్యాసం చదివి యూరపు, అమెరికాలలో ఉన్న పండితులందరూ కొందరాయన్ని తాత్వికు డన్నారు కొందరతన్ని మత ప్రవక్త అన్నారు కొందరాలోచనాపరుడన్నారు (Thinker) అతని ఈ మాటలు విన్నకొద్దీ చదివినకొద్దీ యూరపు అమెరికాలకు అతనియందు వింత మక్కువెక్కు

వైంది ఈ మృగమేమిటి ఈ మాట్లాడడమేమి టని అతనిని చూడటానికి మళ్ళీ గుంపులు గూడి బయలు దేరారు జనం మళ్ళీతనను చూడటానికి గుంపులుగా వస్తున్నారని ఆయనకు తెలిసింది తెలిసి ఆయన అన్నాడు "నామాటలుగూడా మీరు పత్రికలలో ప్రకటిస్తే ఈ జనులకు నా యందు జంతుబుద్ధి తగ్గడానికి బదులు హెచ్చిందేమి?"

ఒక రోజున ఆయన్ని తీసుకువెళ్లి రైళ్లు చూపించారు స్టీముబోట్లు చూపించారు ఫిరంగులు చూపించారు అచ్చాఫీసులు చూపించారు తంతివార్త చూపించారు వీటి అన్నింటిని గురించీ ఆయనకి వివరించి చెప్పారు ఆయన అన్నీ సావకాశంగా విన్నాడు

పండి మేము ప్రపంచంలో మహావిషయాలు కని పెట్టాము ఇవన్నీ మానవుడిదివరకెప్పుడూ చెయ్య లేదు మేముచేశాము ఇందులో మీకేమీ ఆశ్చర్యం కలిగించడం లేదా?

హాహూ ఇందుల ఆశ్చర్యమమీ లదు ఒక బుద్ధి ఒక పద్ధతిగా తిరుగుతోంటే తదనుగుణమైన ఆలోచన చేస్తూంటుంది అప్పుడిట్లాంటివి బైటపడతూంటవి

పండి మరి యీ ప్రపంచకంలో యింక యేజాతులూ ఇలాంటివి చెయ్యలేదు

హాహూ వాళ్ళు చెయ్యదగినవి వాళ్ళు చేశారు మీరు భారతదేశం యెరుగుదురు గదా!

పండితులు 'ఊ' అన్నారు తరువాత హాహాహూహూ ఏమియు మాట్లాడలేదు అక్కడనుంచి ఆయన్ని జంతుప్రదర్శనశాల దగ్గరకు తీసుకువెళ్ళారు అది ఒక పెద్ద ఆఫ్రికా అడివల్లే ఉంది ఒక పండితుడు నవ్వుతూ హాహాహూ తో అన్నాడు 'అసలు మిమ్మల్ని యిక్కడే పెట్టాలిసింది' అని అందరూ 'జూ' లోపలికి వెళ్ళారు, హాహాహూ లోపలికి వెళ్ళేటప్పటికి ఒకటి రెండు మృగాలతన్ని చూచినై కొన్ని వాసన పట్టినై జూ లోని మృగాలన్నీ ఒక్కసారిగా గొంతులెత్తి అరచినవి ఆ మహాధ్వని కచ్చటి జనులు ఆగలేకపోయారు కొన్ని పెద్ద మృగాలు తమ బోనులు పగులగొట్టి బయటికి రావడానికి ప్రయత్నించినవి కొన్ని కోతులు, రెండేనుగులు, మూడు నాలుగు మొసళ్ళు తమ స్థానాలు తప్పించుకొని బయట పడినవి ఈ ఘోరానికి కారణం తెలియక అందరూ గుబ్బటిల్లారు, అప్పుడు హాహాహూ యీ జంతువుల మహాధ్వనులు విని యీ గందరగోళం చూచి పండితుల నందరినీ వెనక్కు తీసుకు పోయినాడు

తరువాత నాల్గురోజులకు ఒక లార్డు ఇంటిలో గొప్ప విందు జరిగింది ఆరోజుకి హాహాహూహూ లండనులో కనిపించి సరిగా సంవత్సరమైంది రాత్రి ఎనిమిది గంటలకు విందు ప్రారంభమైంది ఆవిందుకు హాహాహూ హూను గూడా పిల్చారు ఆయనా వెళ్ళాడు ఆయనచుట్టూ పండితులూ ఆయనా కూర్చున్నారు రాత్రి పదగొండు

గంటలకు విందంతా అయిపోయింది అప్పుడొక గొప్ప జర్మని సంగీత శాస్త్రవేత్త పయానోమీద తాను వ్రాసిన కొత్తసంగీతము పాడట నికి యేర్పాటు జరిగింది ఇదివరకే పండితులతో ప్రసంగాలలో యూరపులో గొప్ప సంగీత పాటకులున్నారని హాహాహూహూ విన్నాడు కాని యెప్పుడూ వాళ్ళ సంగీతం వినలేదు ఆనాటిరాత్రి ఆ జర్మనుపండితుడు వచ్చాడు మనిషి పొట్టివాడు ఎర్రగా కందగడ్డవలె ఉన్నాడు నల్లని పంటలాం [illegible] డిగి, తెల్లని కమీజు వేసుకున్నాడు ఆయన పయానోదగ్గర కూర్చుండి రీడ్లమీద వేళ్ళు వేస్తూనే ధ్వనితరంగాలు పుట్టించాడు Bass (యూరపి యను సంగీతంలో [illegible] స్థాయిలో ఆ జర్మను పం డితుడు గొప్పవాడు ఆయనస్థాయిలో పాడటం ప్రారం భించాడు వాయించడం ప్రారంభించాడు విందుసావడి అంతా అశ్వములు హేషించినట్లు ధ్వనులు చిత్ర చిత్రముగా వ్యాపించినవి హాహా హూహూ కూర్చు న్నవాడు లేచి పయానో దగ్గరకు వెళ్ళాడు ఆయన వెంట పండితులూ వెళ్ళారు జర్మనీ పండితుడు వాయిస్తోంటే హాహూ జాగ్రత్తగా చూచాడు అతడెందుకు చూస్తున్నాడో యెవరికీ తెలియలేదు ఒక మృగంవచ్చి ఒక మధురధ్వని విశేషాన్ని వింతగా పరిశీలించినట్లు సభాసదులందరూ భావించారు జర్మను పండితుడు తనవిద్య అంతా కుమ్మరించి నీటిలో

పంచదార కలిపినట్లు వాయుమార్గాలలో సంగీతాన్ని కలిపించాను జనమందరూ దిగ్భ్రాంతులై పోయినారు అప్పుడు జర్మను గాయకుడు లేచి అందరికీ వినయముగా వంగి నిలుచున్నాడు వెంటనే హాహూ పియానో ముందర కూర్చున్నాడు పియానోమీద వేళ్ళు వేశాడు మధురధ్వనులు పుట్టినై జనం నివ్వెఱపోయి చూచారు వెంటనే హాహూ తన ప్రక్కనున్న ఒక పండితుణ్ణి పిలిచి మూసిన ఒక కవరు ఆయన చేతికిచ్చి "ఇది రేపు ప్రొద్దున మీరు చూడండి" అని చెప్పాడు పండితుడు పుచ్చుకొన్నాడు పియానోమీద మళ్ళీ మ్రోత వినిపించింది హాహూ గొంతు కెత్తి ధైవతంలో యేదో పాడుతున్నాడు ఆ ధైవతంయొక్క మాధుర్యం యెవళ్ళకీ ఏమీ తెలియలేదు జర్మను పండితు డతని వంక విస్తుపోయి చూస్తూ నిలుచున్నాడు ధ్వని చిత్ర చిత్రాలుగా పుట్టింది మూతిసన్నటి కడవలోంచి నిండావున్న నీళ్ళు ఒలికించినట్లు నునుపుగాఉన్న రాతిమీద సముద్ర కెఱటం జల్లున కొట్టినట్లుధ్వనులు వెల్లివిరిసినై అతడొక అరగంటసేపు గానంచేశాడు ప్రకృతి నిశ్శబ్దమైపోయింది

అంతలో ఆయన లేచి జనము అందరివంకా ఒకసారి చూశాడు పియనో వదలిపెట్టాడు ఊరికే పాడుతున్నాడు మళ్ళీ కొంతసేపటికి జనం చూశారు ఆయన చేతిలో ఒక పెద్ద తంబురా ఉన్నది అది కొనవేళ్ళతో [illegible]

చెయ్యడం లేదు తాంబురా ఎల్లా వచ్చిందని యెవడికీ ఆలోచన లేదు సర్వ జగత్తూ తన శ్రవణేంద్రియంలో లీనమై పోయింది ఇట్లా కనిపించిన హూహూ మళ్ళీచూస్తే కనిపించ లేదు ఆయన సంగీతం వాకిట్లో వినిపించింది జనమందరూ వాకిట్లోకి వెళ్ళారు ఆకాశంలో యెగురుతూ కనిపించాడు వీణ వాయిస్తున్నాడు ఆ ధ్వని సముద్ర కెరటాలవలెవచ్చి భూమికి తగిలి రొద చేస్తోంది ఆకాశంలో ఆ సంగీతం దూరదూరం పోతోంది అంతలో కొందరికి ఒళ్లు తెలిసి కొందర త్వరగా కొన్ని విమానాలు ఆయనవెంట పంపించారు కొన్ని విమానాలు తిరిగివచ్చినై కొన్నిరా లేదు

మరునాడు ప్రొద్దున ఆ పండితుడు హూహూ తన చేతి కిచ్చిన కాగితం తీసి చదివాడు అందులో ఆయన వ్రాసిన సంస్కృతానికి అర్థమిది "మృగాలల్లో కృతిమత్వం విజృంభించ లేదుగాన వాటిల్లో పసి చావ లేదు అందుకనే జంతు ప్రదర్శనశాలల్లో జంతువులు నేను వెళ్ళగానే అరచినవి మనిషి కృత్రిమజ్ఞానం వృద్ధిచేసి పాడై పోతున్నాడు కొన్నాళ్ళక్రింద నన్నొకపండితు డడిగిన దానికి మాత్రం సమాధానం చెప్పాలి 'మమ్మల్ని మీ రేమనుకొంటున్నారు' అని అడిగాడు నేననుకొనేది ఇది 'ఇంతకన్న చిలిపి ప్రాణులనునేనెప్పుడూ చూచిఉండ లేదు' మా గంధర్వలోకంలో ఈసంగతే చెపుతాను"